88. The Government already decided to introduce Gruha Jyothi scheme to supply 200 units of free power to the eligible families and steps are being taken to implement it. The Government is proposing Rs. 2,418 crores, for this scheme in this budget.

89. For Transco and Discoms, Rs. 16,825 crores, is proposed in this budget.

Forests and Enviornment

90. The state government accorded priority to the conservation of environment. The government is committed to implement the ban on use of single plastic and also strengthen the Bio diversirty management committees with the cooperation of the people. Our priority areas will be to organize environment awareness programmes and training, and other programmes pertaining to bio diversity of the fish in the state, conservation and rejuvenation of bamboo and protection of marsh lands etc.

Housing

91. The previous government has failed to fulfil the promise of providing double bed rooms to all. The previous government exploited people's aspirations for their political advantages.

92. Our government is ready to prepare an action plan to implement the one of the six guarantees of providing Indiramma houses to the needy. House sites will be given to those who do not have houses and Rs. 5 lakh financial

assistance to those who own a site. The previous government failed to utilize the funds made available under the central sponsored Prime Minister Avas Yojana scheme. The present government will utilize central funds optimally. I am happy to announce that 3500 houses will be sanctioned to each Assembly constituency under Indiramma housing scheme. For this scheme I am proposing Rs. 7,740 crores, in the budget.

Roads and Buildings

93. Roads are symbol of progress. The state government will pay special focus on connecting all Mandal head quarters with district head quarters. The areas which have no road connectivity will be given top priority. New bridges will be constructed on rivers and water bodies to improve the road connectivity to the inaccessible areas. Tribal habitations will also be provided road connectivity on priority. Government is making efforts to improve road network in the rural areas to bolster the rural economy.

94. We will complete all pending works at the new Collectorates and also the construction of the MLA camp office in each assembly constituency. Regional Ring Road will be completed on a fast track and bring to use as early as possible. We will complete the land acquisition as early as possible.

Irrigation

95. The Telangana state which was formed on the demands of water, funds and employment recruitment should have made rapid strides in irrigation sector in the last ten years. The state should have flourished with lush green fields. However, due to ill-conceived policies of the past government, this did not materialize.

96. There is absolutely no doubt that previous government has taken decisions and behaved without taking into consideration the advice from irrigation experts. Irrigation sector is in very serious trouble. Hence, I am forced to place certain facts before this House.

97. It become a bane for Telangana state as the previous government has pursued a policy of benefitting the contractors. We have a responsibility to investigate and bring to book the misdemeanors of the persons who indulged in this faulty and corrupt policy. We promised people that a thorough inquiry will be made orders on the quality of construction, ill-conceived designs and corruption involved in the projects of Annaram, Medigadda and Sundilla Barrages. Our action will be in tune with what we promised to the people.

98. Our government is committed to get our rightful share of water in Krishna River and Godavari River for which we will not shy away from fighting for justice and will not spare any effort to protect the rights of the people of Telangana.

99. Our government aims to complete Dr. BR Ambedkar Pranahita Chevella Project, to irrigate upper regions of the state. We plan to take up those projects which can be completed with less expenditure and bring more land under irrigation. The projects being considered are Alimineti Madhav Reddy Srisailam Left Bank Canal, Mahatma Gandhi Kalvakurty Lift Irrigation Scheme, Jawahar Nettempadu LIS, Rajiv Bhima LIS, Koil Sagar LIS, SRSP-Indiramma Flood Flow Canal, J Chokka Rao Devadula Lift Irrigation Scheme, and Komaram Bhim and Chinna Kaleshwaram.

100. I propose Rs. 28,024 crores, for Irrigaton in this budget.

Endowments

101. Telangana has ancient and great heritage temples. We propose to develop Vemulawada, Bhadrachalam, Basara, Jamulapuram *(Chinna Tirupathi)* and Dharmapuri to make them more convenient for the devotees to visit. We are formulating plans to develop tourism circuits linking all famous temples in coordination with the tourism department. We will identify and record all temple lands and take measures to protect such lands from illegal encroachments.

102. Telangana is going to celebrate the biggest tribal festival of the country - Sammakka Sarakka Jathara at Medaram. We have made

elaborate arrangements for lakhs of devotees who throng the place to have a darshan of Sammakka Sarakka during the Jathara. Further, we have released Rs. 110 Crore funds to provide all the necessary facilities at the Jathara. The Endowments department has already launched an online portal for the devotees to contribute "Bangaram" to the deities.

Tourism

103. Telangana has wonderul places of touristic interest which also have a history and rich heritage attached to them. It is our duty to preseve this rich asset for the future generations. We have abandoned forest, water falls, forts standing testimony to history, great temples... Jain temple at Kolanpak, Nagarjuna sagar, Budhist Stupas at Nelakondapally etc.

104. The Government is formulating a comprehensive plan to develop tourism sector in the State. If this plan is implemented it will result in providing employment to lakhs of people and the State will benefit from additional revenue.

105. In the implementation of this new strategy for strengthening the tourism sector we will coordinate with the State Endowments department to encourage temple tourism. Further we will monetize various vacant and unused lands under tourism department which will generate revenue and also protects the properties from encroachments.

106. The Government is taking measures to further develop the world-famous heritage structure Ramappa temple. We are taking steps to restore the dilapidated temples in Mulugu district in the vicinity of Ramappa temple. This will restore the glory and prestige of Ramappa temple.

Cinematography

107. As already announced by the state Government, state- sponsored film awards known as Nandi awards have now been renamed as Gaddar awards. This is our tribute to Revolutionary Balladeer and Singer late Gaddar. This decision reflects our respect towards a people's poet who aroused the masses with his writings and songs.

Planning

108. Our Government will provide funds for developmental activties in all the Assembly Constituencies, so that peoples representatives can take immediate action for important activities. Erstwhile Government has completely neglected this area leading to a great unrest among the public representatives. Our Government is committed to give due respect and required funds to all the constituencies under the constituency development fund.

Law and Order

109. Law and Order is the first and foremost responsibility of the State Government to maintain law and order in the State. If law and order is maintained and is under control, welfare programmes will reach the people in a proper manner. One major issue faced by the people during the last five years is rampant use of drugs. The youth has fallen prey to this dangerous addiction.

110. Our Government has initiated stringent measures without any delay against the drug supply and consumption. In a very short time, the police and the drug control administration have ceased huge quantities of Marijuana and other narcotic drugs. This is a proof of this wide spread menace. Our action will continue till the state become free of drugs. Our Government has further exhibited its resolve to protect our youth by banning hooka bars in the state.

111. Our Government has allotted 100 acres of land for the construction of new Telangana High Court buildings. This action of ours will strengthen the judiciary to dispense speedy and effective justice to the people.

Speaker Sir

112. Last but not the least, I wish to place before you an important decisions taken by our Government on 4th January, 2024.

* We have adopted our state's well known poet and son of the soil Sri Ande Sri's song, "Jaya Jayahe Telangana" as the state song.

* We have changed our state transport registration code from TS to TG.

* We have decided to make changes to the existing official symbol of the State, which was full of feudalistic remnants. The new Telangana State symbol will reflect the spirit of the Constitution, Democracy Telangana identity and culture.

* Changes will also be made to Telangana Talli statue to reflect Telangana mothers.

113. We have taken these decisions to preserve the Telangana self respect, culture and its unique identity. This Government has given a confidence to people of Telangana and assured them that all their dreams will be fulfilled and the realization of Indiramma Rajyam is not far away.

Reasons for vote on account budget

114. Presenting our Government's first budget as a vote on account budget is a little disheartening for us. But Central Government has introduced vote on account budget on 1st February 2024. Our Government has a clear vision on how to pool up resources for our plans and schemes. As part of that vision we have the clarity that we need to tap the maximum funds from the Central Government under its various schemes. Only if a full scale budget is presented by the Government of India, we will be able to have a reasonable estimate of the funds that might be transferred to us. Hence, we have decided to introduce a full budget after the Central Government introduces its regular budget.

115. This budget is to fulfill the Congress Government's commitment of establishing Indiramma Rajyam in Telangana. The central focus of the budget is overall development of the Telangana state. I propose to pronged development of Telangana: 1) Development of weaker sections of Telangana by spending budget resources on the six guarantees with a rational principle. No family below the poverty line should be left untouched with the resource development of their families and persons. The six guarantees invest resources (both by transfer of money and agrarian and other forms of development) with a rational approach to every family that deserves the welfare package. The six guarantees included: the Mahalakshmi, Rythu Bharosa, Gruha Jyothi, Indiramma Houses, Yuva Vikasam, and Cheyutha, would also be implemented. At the same time this budget keeps in mind a vast agrarian sector to boost production. We also keep urban development with a planned industrialization and production.

116. Development of the state in terms of education, health, infrastructure, employment which cover the main demands of the Telangana movement - Neellu, Nidhulu, Niyamakalu. For the last ten years in ten budgets none of these issues were covered in a planned manner. But my budget will change that course and make it people centered development and their welfare.

117. The earlier Government made the State bankrupt. The burden of unplanned loans is a major challenge. Yet we will stand by the people with planned developmental goals.

118. Our Government is planning to cut down wasteful expenditure in day to day Government operations and also by curbing expenditure on unwarranted infrastructural assets. Our budget focuses on people's overall development, progress and their happiness.

Respected Speaker Sir,

119. I would like to present the Budget for the year 2024-25 to this House

2022-23 Accounts

120. As per the accounts of 2022-23, Expenditure is Rs. 2,04,523 crore, Revenue Surplus is Rs. 5,944 crore, Fiscal deficit is Rs. 32,557 crore.

2023-24 Revised Estimates

121. Estimated total expenditure is Rs. 2,24,625 crore, out of which Revenue expenditure is Rs. 1,69,141 crore, Capital expenditure is Rs. 24,178 crore, Revenue surplus is Rs. 9,031 crore, and fiscal deficit is Rs. 33,786 crore.

Vote on Account Budget Estimates for 2024-25

122. I propose, 2024-25 financial years' total expenditure is Rs. 2,75,891 crore, Revenue expenditure is Rs. 2,01,178 crore, Capital expenditure is Rs. 29,669 crore.

123. I commend the vote on account budget for 2024-25 for the approval of this Honorable House.

Jai Telangana
Jai Hind

(2024-25 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) (ఓట్ ఆన్ అకౌంట్) 2024 ఫిబ్రవరి, 10వ తేదీన తెలంగాణ రాష్ట్ర శాసనసభకు 2024-25 ఓట్-ఆన్ ఆకౌంట్ బడ్జెట్ సమర్పిస్తూ...

గౌరవనీయులు, ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖా మాత్యులు

శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారి ప్రసంగం

గౌరవ అధ్యక్షా...

తెలంగాణ రాష్ట్ర మూడవ శాసన సభ తొలి బడ్జెట్ సమావేశానికి స్వాగతం. మార్పును కోరుతూస్వేచ్ఛ సాధించుకున్న తెలంగాణ ప్రజానీకానికి మనస్ఫూర్తిగా సమస్కరిస్తున్నాము. భారత రాజ్యాంగ పీఠిక గుర్తు చేసుకుంటూ..... పౌరులెల్లరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయమును, భావము, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధన - వీటి స్వాతంత్ర్యమును, అంతస్తులోను, అవకాశంలోను, సమానత్వమును చేకూర్చుటకు; ఈ స్ఫూర్తితో మీ ముందుకు ఈ బడ్జెట్‌తో వచ్చాము.

2. తెలంగాణ త్యాగమూర్తులు ఏ ఆశయాల కోసం ఆత్మార్పణ చేశారో... వాటిని సాధించడం కోసం... వారి కలలను సాకరం చేయడం కోసం.... వాటిని ఆచరణలోకి తీసుకురావడంకోసం.... ఈ సమావేశాల్లో మా కార్యచరణ మీ ముందు ఉంచబోతున్నాం.

3. **కొందరి కోసం మాత్రమే అందరు బతకాలి** అనే నిరంకుశ విధానాలను ఎదిరించిన తెలంగాణ ప్రజలు ఇప్పుడు నిజమైన అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. **అందరికోసం మనమందరం** అనే నూతన స్ఫూర్తితో.... మన చిరకాల ఆశలు.... ఆకాంక్షలు తీర్చుకోవడానికి ఇప్పుడు సరైన వేదిక ఏర్పాటైందన్న భావన కూడా తెలంగాణ ప్రజల కళ్లలో స్పష్టంగా కనిపిస్తుంది. ఎందరో యువకుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ, పదేళ్ల తర్వాత నిజమైన ప్రజాస్వామ్యమంటే ఏమిటో రుచి చూస్తున్నది.

4. ఈ నేపథ్యంలో మనం, ఈ స్వేచ్ఛా తెలంగాణలో, తొలి బడ్జెటును ప్రవేశ పెట్టుకోవడం ఎంతో ఆనందకరమైన విషయం. సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, ప్రజలకు అందుబాటులో ఉండే పాలనకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రైతులు, యువకులు, మహిళలు, నిరుపేదల జీవితాలలో మరిన్ని వెలుగులు నింపేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నాము.

మీ నమ్మకాలు మీ ఆలోచనలు అవుతాయి,
మీ ఆలోచనలు మీ పదాలవుతాయి,
మీ మాటలు మీ చర్యలు అవుతాయి,
మీ చర్యలు మీ అలవాట్లుగా మారుతాయి,
మీ అలవాట్లు మీ విలువలు అవుతాయి,
మీ విలువలు మీ విధిగా మారుతాయి.

అంటూ జాతిపిత మహాత్మగాంధీ చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

5. తెలంగాణ ప్రజల జీవితాలలో గుణాత్మక మార్పు తీసుకురావలనేది మా కృత నిశ్చయం. అందుకు అనుగుణంగా మా హామీలు ఉండడం వల్లనే తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి ఈ ప్రజా ప్రభుత్వం ఎంతటి సాహసాన్నైనా చేస్తుంది.... ఎంతటి కష్టాన్నైనా భరిస్తుంది..... ప్రజలకు నిజమైన ప్రతినిధులుగా

మేము ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నాం.... పాలకులకు, ప్రజలకు మధ్య ఉన్న ఇనుప కంచెలు తొలగించడంతో ప్రారంభమైన మా ఈ ప్రజాపాలన మరింత పటిష్టంగా ముందుకు సాగుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. నిస్సహాయులకు సహాయం చేయడం మా విధానం......ఇదే మా లక్ష్యం...

6. తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గౌరవిస్తూ 2014లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన నాటి యూపీఏ ప్రభుత్వానికి, ఈ ప్రక్రియలో కీలకపాత్ర పోషించిన నాటి యూపీఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారికి మరియు నాటి ప్రధాని డా. మన్మోహన్ సింగ్‌గారికి 4 కోట్ల తెలంగాణ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుకోవడం మా కర్తవ్యం, మరియు మన అందరి బాధ్యత. స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన ఎందరో అమరవీరులకు మరొకసారి సభావేదికగా నివాళులు అర్పిస్తున్నాం.

7. కేవలం లాంఛనంగా మాత్రమే నేను ఇది చెప్పడం లేదు.... మనస్సాక్షిగా చెబుతున్న మాట ఇది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, నేను, మా మంత్రివర్గ సహచరులు తెలంగాణ ప్రజల ఆకాంక్షలు తీర్చడానికి ఏమాత్రం వెనుకాడము.

8. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామని మాట ఇచ్చాం. నిర్బంధాలు, నియంతృత్వ ధోరణులు ఉండవని చెప్పాం. ప్రజా సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలు ప్రకటించాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇచ్చిన హామీలు, చెప్పిన మాటకు కట్టుబడి హామీలకు చట్టబద్ధత కల్పించే ఫైలు పై గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు తొలి సంతకం చేయడం మా ప్రభుత్వ సంకల్పానికి, చిత్తశుద్ధికి నిదర్శనం. నూతన ప్రభుత్వం తొలి అడుగులోనే సంక్షేమానికి నాంది పలికింది. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. మన రాష్ట్రక్లిష్ట ఆర్థిక పరిస్థితులపై ఈ సభకు ఇదివరకే శ్వేత పత్రం ద్వారా సవివరంగా వాస్తవాలను తెలిపాము. ఇటువంటి విపత్కర ఆర్థిక పరిస్థితులలో కూడా మేము ప్రజా సంక్షేమానికి చేసిన వాగ్దానాలకు కట్టుబడి ఉన్నాము. **ఆడం స్మిత్ చెప్పినట్లుగా మానవ జీవన ప్రమాణాలు మొత్తంగా పెంచే బహుముఖ ప్రణాళిక అంటూ ఏదీలేదు. కానీ, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులతో వివిధ సాధన మార్గల ద్వారా సాధించవచ్చు.**

9. గత పాలకుల నిర్వాకంతో మన ధనిక రాష్ట్రంలో కూడా ఆర్థిక కష్టాలు వచ్చాయి. పూట గడవడం కూడా కష్టం అనేంత కనిష్టస్థాయికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చేర్చారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వకుండా, ప్రజలకు ఏమాత్రం అవసరంలేని ఆర్భాటాలకు డబ్బు ఖర్చు చేశారు. రాష్ట్రం ఆర్థికంగా ఎంత దురదృష్టకర పరిస్థితిలో ఉందంటే... ప్రతినెల 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు జీతాలు ఇవ్వలేనటువంటి పరిస్థితి. దీని వల్ల ఉద్యోగుల క్రెడిట్ స్కోర్ (CIBIL Score) దెబ్బతినడం వల్ల వారు రుణాలు పొందడం కూడా కష్టమవుతుంది. వృద్ధులైన పెన్షనర్లు మందుల కోసం ఖర్చు పెట్టిన డబ్బులు పొందటం కోసం ఎదురు చూసే పరిస్థితి ఉత్పన్నమైనది.

10. అందుకే తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, ప్రజల జీవితాలను దుర్భరం చేసే దిశగా సాగిన ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. ఇదే మన ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క గొప్పతనం... దివాళా తీసిన రాష్ట్రఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి ఇప్పటికే దుబారా ఖర్చులు తగ్గించాం. ఆర్థిక క్రమశిక్షణతో పాటు మెరుగైన సంక్షేమ పాలన అందించాలన్నది మా లక్ష్యం. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి బడ్జెట్ వాస్తవానికి చాలా దూరంగా ఉంది. రాష్ట్రం యొక్క రాబడిని అధికంగా చేసి చూపెట్టడం ద్వారా ఎన్నో పథకాలకు నిధులకు కేటాయిస్తున్నాము అనే భ్రమను కల్పించారు. ఉదాహరణకు దళితబంధు పథకానికి బడ్జెట్‌లో 17,700 కోట్లు రూపాయలు చూపిస్తే నిధులు మాత్రం ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టలేదు. అంతేకాకుండా, 2021-22 సంవత్సరానికి CAG లెక్కల ప్రకారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి డిమాండులో 4,874 కోట్ల రూపాయల నిధులు ఖర్చు

చేయలేదు. గిరిజన అభివృద్ధిలో 2,918 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదు. వెనుకబడిన తరగతుల అభివృద్ధిలో 1,437 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదు. అదేవిధంగా రైతులకు వడ్డీలేని రుణాల కొరకు కేవలం 2014-15 ఆర్థిక సంవత్సరం నుండి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు 1,067 కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టి కేవలం 297 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. అదేవిధంగా మహిళలకు 2014-15 ఆర్థిక సంవత్సరం నుండి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు 7,848 కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టి కేవలం 2,685 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ విధంగా సమాజంలోని 90 శాతం జనాభా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనారిటీ మరియు మహిళల కోసం గొప్పలు చెప్పుకోవడానికి పథకాలు బడ్జెట్‌లో ఉన్నాయి తప్పితే, వాటికి నిధులు విడుదల లేవు. ఈ సాంప్రదాయానికి స్వస్తి పలికి మా ప్రభుత్వం వాస్తవానికి దగ్గరగా రాబడులు అంచనావేసి దానికి అనుగుణంగానే పథకాలకు కేటాయింపులు చేయడం జరిగింది. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనం.

11. సరైన ప్రణాళికలతో అన్ని అడ్డంకులను అధిగమిస్తాం. అందులో ఎలాంటి సందేహం లేదు. "ఇది మా ప్రభుత్వం" అని ప్రజలు భావించే విధంగా బాధ్యతతో వ్యవహరిస్తాం. మా ఈ నిర్ణయానికి గతంలో జరిగిన తప్పులు... చేసిన అప్పులు... ఏ మాత్రం అడ్డం కావు.. కాలేవు...

12. ఇదే స్ఫూర్తితో, ఆశయంతో, ప్రజా ఆశీర్వాదంతో ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నాం.

ఆర్థిక వృద్ధి

13. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి (GSDP) ప్రస్తుత ధరలలో 2022-23తో పోల్చినప్పుడు 13,02,371 కోట్ల రూపాయలు నుండి 14,49,708 కోట్ల రూపాయలకు పెరిగింది. అయితే, ఆర్థిక వృద్ధి రేటు అదే కాలంలో 14.7 శాతం నుండి 11.3 శాతానికి క్షీణించింది. దేశీయ స్థాయిలో వృద్ధి రేటు మాత్రం 16.1 శాతం నుండి 8.9 శాతానికి పడిపోయి మరింత ఎక్కువగా క్షీణించింది. పర్యవసానంగా, భారతదేశ జిడిపి వృద్ధి రేటుతో పోలిస్తే తెలంగాణ రాష్ట్ర వృద్ధి రేటు 2.4 శాతం ఎక్కువ.

14. తెలంగాణ ఆర్థిక వృద్ధి రేటు, స్థిరమైన ధరలలో, గత సంవత్సరం 7.5 శాతం నుండి ఒక శాతం తగ్గి ఈ సంవత్సరానికి 6.5 శాతానికి పడిపోయింది. దేశ స్థాయిలో ఈ వృద్ధి +0.1 శాతంగా ఉంది. తెలంగాణ ఆర్థిక వృద్ధి రేటు తీవ్ర క్షీణతను చవి చూసిందనేది స్పష్టమవుతుంది.

15. తెలంగాణ మరియు భారతదేశం యొక్క ప్రస్తుత మరియు స్థిరమైన ధరల వద్ద భిన్నమైన వృద్ధి రేట్లు, తెలంగాణలో ఉన్న అధిక ద్రవ్యోల్బణం రేటును సూచిస్తున్నాయి. 2023 డిసెంబర్‌లో తెలంగాణలో 6.65 శాతంగా ఉన్న వినియోగదారుల ధరల సూచీ 5.69 శాతంగా ఉన్న దేశ సగటులో పోలిస్తే చాలా అధికంగా ఉంది. అధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ 5 వ స్థానంలో ఉంది.

వివిధ రంగాల వృద్ధి రేట్లు

16. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వివిధ రంగాలలో పనితీరు ఒకేలా లేదు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రాథమిక రంగాలలో ఒకటైన వ్యవసాయం చాలా క్షీణించింది.. వ్యవసాయ రంగంలో పంటల ద్వారా వచ్చే స్థూల విలువ 49,059 కోట్ల రూపాయల నుండి 45,723 కోట్ల రూపాయలకి తగ్గి, మైనస్ 6.8 శాతం వృద్ధి రేటుగా నమోదు అయినది. ఈ గణనీయమైన తగ్గుదలకి ప్రధాన కారణం ప్రతికూల వాతవరణ పరిస్థితులు. నైరుతి రుతుపవనాలు 17 రోజులు ఆలస్యమయ్యాయి మరియు సీజన్‌లో వర్షపాతంలో తీవ్ర హెచ్చుతగ్గులు వచ్చాయి. ముఖ్యంగా, ఆగస్టు మరియు అక్టోబరులో పంటలు కీలక దశలలో ఉన్నప్పుడు వర్షపాతం గణనీయంగా తగ్గింది. దీనికి తోడు, దీర్ఘకాలం పాటు పొడిగాలులు, భూగర్భజలాల క్షీణత మరియు కృష్ణా బేసిన్‌లో తగినంత నీటి లభ్యత లేకపోవడంతో వరి, పత్తి, మొక్కజొన్న, కంది, శనగ వంటి కీలక పంటల విస్తీర్ణం భారీగా తగ్గింది.

17. అదే సమయంలో, తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో ఇతర రంగాలు కూడా వృద్ధి రేటులో తరుగుదలను నమోదు చేసాయి. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, వాణిజ్యం మరియు మరమ్మతు సేవలు, హోటళ్లు మరియు రెస్టారెంట్లు, రైల్వేలు మరియు వాయు రవాణా వంటి రంగాలలో గణనీయమైన తగ్గుదల కనిపించింది. అయితే, తయారీ రంగంలో మాత్రం పెరుగుదల కనిపించింది. గత సంవత్సరంలో నమోదైన 1.3 శాతం వృద్ధితో పోలిస్తే ఈ సంవత్సరం 5.9 శాతంగా వృద్ధి చెందింది. రియల్ ఎస్టేట్, నిర్మాణం మరియు మైనింగ్, క్వారీ వంటి ఇతర రంగాలు కూడా మునుపటి సంవత్సరంతో పోలిస్తే 2023-24లో అధిక వృద్ధి రేటును నమోదు చేశాయి.

తలసరి ఆదాయం

18. తెలంగాణ తలసరి ఆదాయం ప్రస్తుత ధరల ప్రకారం, 2023-24లో 3,43,297 రూపాయలుగా ఉంటుందని అంచనా. గల ఏడాది తలసరి ఆదాయం 3,09,912 రూపాయలు, దీనితో పోలిస్తే ఈ సంవత్సరం పెరుగుదల కనిపిస్తున్నప్పటికి, వృద్ధి రేటు మాత్రం క్షీణించింది.

సుపరిపాలన

19. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతి భవన్‌ను మహాత్మాజ్యోతిబాపూలే భవన్‌గా మార్చి ప్రజా పరిపాలనకి శుభారంభం చేశాము. ప్రతివారం రెండు రోజులలో ప్రజావాణి నిర్వహిస్తూ, ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకొంటున్నాం. ఈ రెండు నెలలలో 43,054 దరఖాస్తులు వస్తే, వాటిలో 14,951 ఇండ్ల కొరకు, 8,927 భూ సమస్యల గురించి, 3,267 పెన్షన్‌ల గురించి మరియు 3,134 ఉద్యోగ కల్పన గురించి వచ్చాయి. ప్రజావాణిలో వికలాంగులు, వృద్ధులు, మహిళలు మరియు పిల్లల కొరకు ప్రత్యేకకౌంటర్లను ఏర్పాటు చేసి, అదనపు సౌకర్యాలు కూడా కల్పించాం, వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగుల సహాయార్థం ఆరోగ్యశ్రీ కౌంటర్లను ఏర్పాటు చేశాం. ఒక పోర్టల్ ద్వారా ప్రజావాణి దరఖాస్తులన్నింటిని నమోదు చేసి అవి పరిష్కారం అయ్యే దాక వాటిని పర్యవేక్షించడానికి కలెక్టర్లకి, శాఖాధిపతులకు ఆదేశాలు ఇచ్చాం. ప్రజావాణి సక్రమంగా నిర్వహించేలా ఒక సీనియర్ ఐ.ఏ.ఎస్.ను ప్రత్యేక అధికారిగా నియమించాం.

అభయ హస్తం (ఆరు గ్యారంటీలు)

20. సంపూర్ణ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రణాళిక. అందుకే ఆరు హామీలను ప్రజల ముందు ఉంచి వారి ఆమోదంతో ఈ శాసన సభా వేదిక ద్వారా వాటిని అమలు చేసేందుకు మా ప్రణాళికను మీ ముందు ఉంచుతున్నాము. హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో, రెండు గ్యారెంటీలను మేము బాధ్యతలు స్వీకరించిన 48 గంటలలోనే ప్రారంభించి కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకున్నాం.

21. ఆరు హామీలను అమలుకై అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం, ప్రత్యేకంగా డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు గ్రామాల్లో మరియు వార్డుల్లో సభలు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సభలలో ప్రజలు 1.29 కోట్ల దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. దీనిని బట్టి ప్రజలలో ఈ హామీలపై ఉన్న విశ్వాసం అర్థమవుతుంది. అందుకే ఒక ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా ఈ దరఖాస్తులను క్రోడీకరించే పనికూడా త్వరితగతిన పూర్తి చేయడం జరిగింది. దీనివల్ల ముమ్ముందు ఈ హామీల అమలులో లబ్ధిదారుల ఎంపిక మరియు వాటికి అవసరమైన నిధులు సమకూర్చుకోవడానికి మార్గం సులభతరం అవుతుంది.

22. మహాలక్ష్మి పథకంలో భాగం అయిన ఉచిత RTC బస్సు రవాణా సౌకర్యాన్ని మా ప్రభుత్వం డిసెంబర్ 9, 2023న ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర మహిళలు ఈ పథకం పట్ల అత్యంత సంతృప్తి మరియు సంతోషము వ్యక్తము చేస్తున్నారు. ఈ పథకం సజావుగా సాగడానికి సకాలంలో RTCకి అవసరమైనన్ని నిధులు అందచేస్తున్నాము. ఇప్పటికే నెలకు 300 కోట్ల రూపాయల చొప్పున అదనపు నిధులు మంజూరు చేయడం జరిగింది.

23. మరొక ముఖ్యమైన ప్రజాసంక్షేమ పథకం – రాజీవ్ ఆరోగ్యశ్రీ. ఈ పథకం క్రింద మా హామీ ప్రకారం డిసెంబర్

9,2023 నుండి వైద్య ఖర్చుల పరిమితిని 5.00 లక్షల రూపాయల నుండి 10.00 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగింది. గతంలో ఆరోగ్యశ్రీ కింద చెల్లించవలసిన బకాయిలు చెల్లించనందున, ఆస్పత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు నిలచిపోయి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నందున మా ప్రభుత్వం దీనిని ప్రాధాన్యతగా తీసుకొని గత బకాయిలను కూడా విడుదల చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఆరోగ్యశ్రీ క్రింద వైద్య సేవలకు ఎటువంటి ఆడ్డంకి లేకుండా అవసరమైన నిధులు చెల్లించడం జరుగుతుంది.

24. మా ప్రభుత్వ హామీలలో మరో ముఖ్యమైన రెండు హామీలు గృహజ్యోతి మరియు 500/– రూపాయలకే వంట గ్యాస్ సిలెండర్ సరఫరా. గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన వినియోదారులందరికి నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ను అందించడానికి మరియు అర్హులైన వినియోగదారులకు 500– రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్లను సరఫరా చేసే పథకాలకి మరో ముందడుగు వేశాము. ఫిబ్రవరి 4,2024 నాటి రాష్ట్రమంత్రి వర్గ సమావేశం ఈ పథకాల అమలుకు అమోదం తెలిపింది. త్వరలోనే తగిన విధి విధానాలు రూపకల్పన చేసి వాటి ఫలాలను ప్రజలకు అందించడం జరుగుతుంది. మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, యువవికాసం హామీల అమలుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. వాటిని వీలైనంత త్వరలో అమలు చేసే సంకల్పంతో ఉన్నాము.

25. **ఈ బడ్జెట్‌లో ఈ పథకాల అమలుకు 53,196 కోట్ల రూపాయలు ప్రతిపాదించడం జరిగింది. ఈ కేటాయింపు ఒక ప్రాథమిక అంచనా ప్రకారం మాత్రమే చేయడం జరిగింది. హామీలకు సంబంధించిన విధి విధానాలను రూపొందించే పని ఇంకా కొనసాగుతున్నందున, అది పూర్తయిన వెంటనే అమలుకు అవసరమైన పూర్తి నిధులు కేటాయిస్తాం.**

26. ఎన్నికల ప్రణాళికలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృతనిశ్చయంతో ఉన్నాం. రైతుల కోసం ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్, హైదరాబాదులో ప్రకటించిన యువ డిక్లరేషన్, చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ – ఎస్టీ డిక్లరేషన్, కామారెడ్డిలో ప్రకటించిన బీసీ, మైనారిటి డిక్లరేషన్ అన్నింటిని ఖచ్చితంగా అమలు చేస్తాం.

పారిశ్రామిక మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజి

27. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం వల్ల ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయి. లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. ఉత్పాదకత పెరుగుతుంది. అందుకే తెలంగాణ రాష్ట్రం సత్వర పారిశ్రామిక ప్రగతి సాధించేందుకు అన్ని చర్యలు ప్రారంభించాము. ఈ దిశగానే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారు మరియు మన ఐ.టి, పరిశ్రమల శాఖామాత్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు ఇటీవల స్విట్జర్ లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో పాల్గొన్నారు. మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తెచ్చే లక్ష్యంతో పలు పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలు నిర్వహించారు. తత్ఫలితంగా మన రాష్ట్రానికి దాదాపు 40,000 కోట్ల రూపాయలకు పైబడి పెట్టుబడులు రానున్నాయని ఈ సందర్భంగా చెప్పడానికి సంతోషిస్తున్నాము. తెలంగాణ ప్రభుత్వం అనుసరించబోయే విధానాలను ప్రఖ్యాత పారిశ్రామికవేత్తలు ప్రశంసించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాము. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత సానుకూలత వ్యక్తం కావడం మా పాలనపై ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఈ పెట్టుబడుల ద్వారా మన రాష్ట్రస్థూల ఉత్పత్తి పెరిగి, ప్రజలకు సంపద పెరుగుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.

28. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో చిన్న మరియు సూక్ష్మ పరిశ్రమలు చాలా పెద్ద పాత్ర పోషిస్తాయి. దానిని దృష్టిలో పెట్టుకొని చిన్న మరియు సూక్ష్మ సంస్థలు స్థాపించడానికి వీలుగా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. రాష్ట్ర నిధులతో పాటు, కేంద్ర ప్రభుత్వ Micro Small Enterprises Cluster Development Programme (M.S.E.C.D.P.) పథకం ద్వారా కూడా దీనికి అవసరమైన

నిధులు సమీకరిస్తాం. రాష్ట్రనిధులతో పాటు "పి.ఎం. మిత్ర" నిధులను వినియోగించుకుని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను మరింతగా అభివృద్ధి పరుస్తాం. ప్రభుత్వం తరుపున రెండు లెదర్ పార్క్‌లను కూడా ఏర్పాటు చేయబోతున్నాం.

29. పారిశ్రామిక అభివృద్ధి అనేది ఒకే చోట కేంద్రీ కృతమైనప్పుడు ప్రాంతీయ, ఆర్థిక అసమానతలు తలెత్తుతాయి. ఇది దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర నలుమూలలు అభివృద్ధి చెందడానికి ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయడానికి నిర్ణయించాము. ఈ క్లస్టర్ల ఏర్పాటులో భూసేకరణ జరిగేటప్పుడు ప్రజల ఇళ్ళకు, ఆస్తులకు నష్టం వాటిల్లకుండా వాటిని నివాస స్థలాలకు దూరంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

30. తెలంగాణ రాష్ట్రానికి తీర ప్రాంతం లేదు. అందువల్ల సరకు రవాణాకు పోర్టులు అందుబాటులో లేదు. ఈ లోటును భర్తీ చేసుకోవడానికి డ్రైపోర్టులను అందుబాటులోకి తీసుకురావడానికి ఒక బృహత్ ప్రణాళికను రూపొందించాం. డ్రైపోర్టులు ఏర్పాటు చేయడం ద్వారా సరకు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. మన ఉత్పత్తులను సులభంగా ఎగుమతి చేసుకునే సౌకర్యం మన రాష్ట్ర పారిశ్రామిక రంగానికి అందించబోతున్నాం.

31. ఈ బడ్జెట్‌లో పరిశ్రమల శాఖకు 2,543 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

32. దివంగత ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీగారు అన్నట్టుగా "భారతదేశం పారిశ్రామిక విప్లవం యొక్క అవకాశం కోల్పోయింది. కాని కంప్యూటర్ విప్లవం మాత్రం కోల్పోలేము". ఎంతో దార్శనికతతో మూడున్నర దశాబ్దాల క్రితమే ఆయన చెప్పిన మాటలు ఇప్పటికి స్ఫూర్తిదాయకం. తెలంగాణ రాష్ట్రం ఇన్ ఫర్మేషన్ టెక్నాలజీలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉండాలనేది మా ఆకాంక్ష. ఐటి రంగంలో అభివృద్ధి సాధించడం ద్వారా తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరింత అధునాతన సౌకర్యాలు కల్పించడానికి వీలు కలుగుతుంది. అంతే కాకుండా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు అభ్యమౌతాయి. ఐటీ రంగానికి మరింత మెరుగుపరిచిన విధానాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మరియు ప్రజల జీవన స్థితి గతులను మెరుగుపరచడానికి వీలుగా Artificial Intelligence ను ఉపయోగించుకుంటాం.

33. ఐటి రంగంలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చే వారికి అత్యంత సులువైన విధానాలతో స్వాగతం పలకడమే కాకుండా భవిష్యత్తులో కూడా వారికి ఎలాంటి సమస్యలు తలెత్తని పటిష్టమైన విధానాలను రూపొందిస్తున్నాం.అత్యంత అధునాతనమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా ఐటి రంగంలో నైపుణ్యం మరింత వృద్ధి చెందే విధంగా మా నూతన పాలసీ ఉంటుంది.

34. హైదరాబాద్‌లోని ఐటి పరిశ్రమ రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్నది. ఐటి పరిశ్రమలతో హైదరాబాద్ కిటకిటలాడుతున్నది. కాని రాష్ట్ర సమగ్రాభివృద్ధి జరగాలంటే ఒక హైదరాబాదు మాత్రమే అభివృద్ధి జరిగితే సరిపోదు. ఇలాంటి అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం నలుమూలలకు కూడా విస్తరించాలి. ఈ కారణంగా ఐటి పరిశ్రమను ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఐటి పరిశ్రమలు రావాలంటే పటిష్టమైన విధానం ఉండాలి. అందుకే అమెరికాలోని ఐటి సర్వ్ (IT SERVE) అనే సంస్థలో సంప్రదింపులు జరుపుతున్నాం. దీనివల్ల తెలంగాణ రాష్ట్రం ఐటి రంగంలో తిరుగులేని శక్తిగా మారుతుందనడంలో సందేహం లేదు. దేశంలోనే అత్యంత పటిష్టమైన ఫైబర్ నెట్ వర్క్ కనెక్షన్ ఉండే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతాం.

35. ఈ బడ్జెట్‌లో ఐ.టి. శాఖకు 774 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నాం.

<u>పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి</u>

"ప్రజాస్వామ్యం అనేది కేవలం ప్రభుత్వ రూపం కాదు. ఇది ప్రాథమికంగా అనుబంధిత జీవన విధానం,

ఉమ్మడి కమ్యూనికేట్ అనుభవం. ఇది తప్పనిసరిగా తోటివారి పట్ల గౌరవం మరియు గౌరవప్రదమైన వైఖరి."

డా. బి.ఆర్. అంబేద్కర్

36. గ్రామాల అభివృద్ధితో ప్రతి పల్లె కళకళలాడేలా చేయడమే మా ప్రభుత్వ ప్రాధాన్యత. అందుకే గ్రామీణాభి వృద్ధి విషయంలో గత పదేండ్లలో పడ్డ తప్పటడుగులను సరిచేయబోతున్నాం. ప్రతి గ్రామం యూనిట్‌గా గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక తీసుకుని ముందుకు వెళుతున్నాం.

37. మనసా, వాచా, కర్మణా... ప్రజాస్వామ్య వ్యవస్థలు తమ కర్తవ్యాలను తామే నిర్వర్తించేలా చేస్తాం. ఇది మేమేదో ప్రజాస్వామ్యానికి చేస్తున్న మేలు కాదు.... గ్రామాలలోని అణగారిన వర్గాలకు, గ్రామీణ పేదలకు మేం కల్పిస్తున్న హక్కు.... నిస్సహాయులకు..... అభాగ్యులకు మేమిస్తున్న గ్యారెంటీ.... సామాజికంగా అన్యాయం ఎదుర్కొంటున్న వారికి మేమిస్తున్న ధైర్యం.

38. మీకు తెలుసు, దేశానికి గ్రామాలే పట్టుగొమ్మలని మహాత్మా గాంధీ చెబితే దాన్ని ఆచరించి చూపించిన గొప్ప ప్రధాని, కీర్తిశేషులు రాజీవ్ గాంధీ గారు. దేశంలో గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసేందుకు ఆ నాటి రాజీవ్ గాంధీ ప్రభుత్వం 73, 74వ రాజ్యాంగ సవరణలను ప్రతిపాదించింది. గ్రామ పంచాయితీలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడమే కాకుండా వారి అభివృద్ధి ప్రణాళికను వారే రూపొందించుకునే విధంగా కేంద్రం నుంచి నేరుగా నిధులను పంచాయితీలకు అందచేసిన ఘనత అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది. గ్రామ పంచాయితీలను మరింత బలోపేతం చేస్తాం. సకాలంలో నిధులు అందించి గ్రామాభ్యుదయానికి బాటలు వేస్తాం.

39. గ్రామీణ ప్రాంతాలలో సురక్షిత తాగు నీరు ఇప్పటికీ పూర్తిగా అందుబాటులో లేదు. 35,752 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మిషన్ భగీరథ పూర్తి చేసామని గత ప్రభుత్వం గొప్పలు చెప్పింది. వాస్తవానికి ఇన్ని వేల కోట్లు ఖర్చు చేసినా, ఈ నాటికి రాష్ట్రంలో సురక్షిత మంచినీరు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. కేంద్ర జల మంత్రిత్వ శాఖ కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో వంద శాతం ఇళ్లకు సురక్షిత మంచి నీరు అందుతోందని చెప్పడాన్ని తప్పు పట్టింది. ఈ విషయంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు నివేదికలు ఇవ్వడం వల్ల కేంద్ర జల మంత్రిత్వ శాఖ మన రాష్ట్రానికి హక్కుగా రావలసిన నిధులు కూడా ఇవ్వలేదు.

40. స్థానికంగా ఉన్న నీటి వనరులను వాడుకోవడం కాకుండా సుదూర ప్రాంతాల నుంచి పైప్ లైన్ల ద్వారా తాగునీరు అందించే ప్రయత్నం చేయడం వల్ల, ఖర్చు ఎన్నో రేట్లు పెరిగి, చివరకు సమస్యలు తలెత్తుతున్నాయి. స్థానిక నీటి వనరులను నిర్లక్ష్యం చేసి ఎక్కడి నుంచో నీరు తేవడం అనేది ప్రయాసతో కూడుకున్న పని. కేవలం కాంట్రాక్టర్లు మాత్రమే ఈ కార్యక్రమం ద్వారా లాభపడ్డారు. ఈ కారణంగా గ్రామీణ పేదలు సురక్షిత మంచి నీటి కోసం ఇంకా ఇబ్బంది పడుతునే ఉన్నారు. తక్షణమే మిషన్ భగీరథ లోపాలను సవరించవలసి ఉంది. మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ఇప్పటికైనా ప్రక్షాళన చేయకపోతే ఎంతో ప్రజాధనం వృధా అయ్యే ప్రమాదం ఉందని మీకు తెలియచేస్తున్నాం అందుకే ఈ దిశగా దిద్దుబాటు చర్యలు ప్రారంభించాం.

41. 2014 సంవత్సరంలో కొత్తగా ఏర్పడిన మన రాష్ట్రానికి మొదటి రాష్ట్ర ఆర్థిక సంఘం నియమించుకోవడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక సంఘం తన నివేదికలో రాష్ట్ర నికర స్వంత పన్నుల ఆదాయంలో 11 శాతం నిధులు గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థలకు కేటాయించమని సిఫార్సు చేసింది. ఈ 11 శాతంలోని 61 శాతం నిధులు గ్రామీణ స్వయం ప్రతిపత్తి సంస్థలకు కేటాయించాలని కూడా సిఫార్సు చేసింది. ఈ సిఫార్సులను గత రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. నిబంధనల ప్రకారం రాష్ట్ర ఆర్థిక సంఘం యొక్క నివేదికపై తీసుకొన్న చర్యలను అసెంబ్లీలో ఉంచాలి, అయినా కూడా దాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. మా ప్రభుత్వం ఆ సిఫార్సులను వెంటనే ఆమోదించింది. ఆ ప్రకారమే నిధులు విడుదల చేస్తుంది. ఒక దశాబ్దం వరకు కూడా శాసనసభలో

రాష్ట్ర ఆర్థిక సంఘు నివేదికను ప్రవేశపెట్టలేదు. దానిని మా ప్రభుత్వం ఆమోదించి ఈ సభ ముందు ఉంచుతున్నాము.

42. ఈ బడ్జెట్‌లో పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 40,080 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

పురపాలక శాఖ

43. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ పాలన కేంద్రం మాత్రమే కాదు, రాష్ట్ర అభ్యున్నతికి అవసరమైన ఆర్థిక వనరులను అందించే గుండెకాయ లాంటిది. హైదరాబాద్‌కు ఈ ఆర్థిక శక్తిని ఇచ్చింది గత కాంగ్రెస్ ప్రభుత్వాలే. రక్షణ రంగ సంస్థలు, ఫార్మా పరిశ్రమలు, ఐటి పరిశ్రమల వంటి మౌళిక పరిశ్రమల స్థాపన మొదలుకొని మెట్రో రైలు వరకు...శంషాబాద్ విమానాశ్రయం మొదలుకొని ఓఆర్ఆర్ వరకు, తాగునీటి అవసరాలకోసం మంజీరా, కృష్ణా మరియు గోదావరి జలాల సరఫరా, నగరానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేసి వ్యవస్థతో పాటు హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి మౌళిక సదుపాయాల కల్పన కూడా జరిగింది గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే.

44. హైదరాబాద్ అభివృద్ధి ద్వారా సృష్టించబడిన సంపద ఏ కొందరు అధికారులు లేదా నాయకుల స్వార్థం కోసం కాదు, అది యావత్తు ప్రజలందరిది చెందాలనేదే మా లక్ష్యం... మా మార్గం. అందుకే పాలనాపరంగా అన్ని సంస్థలను, వ్యవస్థలను ప్రక్షాళన చేస్తున్నాం.

45. మూసీ ప్రక్షాళనతో పాటు మూసీ పరివాహక ప్రాంతాన్ని ఉపాధికల్పనా జోన్‌గా మార్చే కార్యచరణ మొదలు పెట్టాం. మూసి అంటే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నుండి దానిని పునర్జీవింపచేయడానికి వడివడిగా అడుగులు వేస్తున్నం. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి పరిచేందుకు నూతన విధానాలను ఆకళింపు చేసుకుంటున్నాం. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారు మరియు అధికారులు ఇటీవల లండన్ పర్యటన సందర్భంగా థేమ్స్ నది నిర్వహణ తీరును పరిశీలించారు. ఏ మాత్రం కాలుష్యం లేకుండా థేమ్స్ నది లండన్ నగరం మధ్య నుంచి ప్రవహిస్తున్న తరహాలోనే మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి పరచాలని ఆకాంక్షిస్తున్నాం. ఈ మేరకు ఇటీవల హైదరాబాద్ వచ్చిన బ్రిటిష్‌హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్ మరియు నీతి అయోగ్ వైస్ చైర్మన్ శ్రీ సుమన్ బెర్రిలతో కూడా ప్రభుత్వం చర్చలు జరిపింది.

46. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంటు ప్రాజెక్టు ద్వారా ఈ కార్యక్రమం చేపడతాం. దీనిలో భాగంగా పాదచారుల జోనులు, పీపుల్స్ ప్లాజాలు, పాతనగరంలోని హెరిటేజ్ జోన్లు, హాకర్స్ జోన్లు, చిల్డ్రన్స్ థీమ్ పార్క్‌లు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు అభివృద్ధి చేస్తాం. మూసీ నదిని, నదీ తీరాన్ని ఒక పర్యావరణ హిత పద్ధతిలో సమగ్ర ప్రణాళికతో అద్భుతంగా తీర్చి దిద్దుతాం. మన సాంస్కృతిక కట్టడాల పరిరక్షణ కూడా ఈ పథకంలో భాగంగా అమలు చేస్తాం. దీనికి కావలసిన నిధులలో ఎక్కువ శాతం నది చుట్టు ఉన్న భూములను వాణిజ్య అవసరాలకు అనుగుణంగా మార్చి సమకూరుస్తాం. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు చార్మినార్, హైటెక్ సిటీ, సాలార్ జంగ్ మ్యూజియం మరియు ఇతర పర్యాటక స్థలాలతో సమానంగా పోటీ పడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. హైదరాబాద్ మెడలో అందమైన హారంలాగ మూసీ నదిని తీర్చిదిద్దుతాం. దీన కోసం 1,000 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదిస్తున్నాం.

47. తెలంగాణలో అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా ప్రభుత్వం భావిస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న హైదరాబాద్ నగరం పట్టణ ప్రాంతంగా, ఔటర్ రింగ్ రోడ్డు – ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ఉన్న ప్రాంతం పెరి అర్బన్ జోన్‌గా, ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు ఆవల ఉన్న భాగాన్ని గ్రామీణ జోన్‌గా నిర్ధారించి దానికి తగ్గట్టుగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

48. రాష్ట్రంలోని అన్ని పుర ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నామని తెలియచేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక సంఘం

సిఫారసుల మేరకు పట్టణ ప్రాంత అభివృద్ధికి నిధుల విడుదల చేస్తాం.

49. ఈ బడ్జెట్‌లో పురపాలక శాఖకు 11,692 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

వ్యవసాయం

50. రైతు బాగుంటేనే ఊరు బాగుంటుంది. వ్యవసాయం లాభసాటిగా ఉంటేనే రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. అందుకే రైతు రుణ మాఫీ అంశాన్ని మేం మా ఎన్నికల ప్రణాళికలో కూడా స్పష్టంగా పేర్కొన్నాం. ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన విధంగానే రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేయబోతున్నాం. 2 లక్షల రూపాయల రుణమాఫీపై త్వరలోనే కార్యచరణ ఉంటుంది. అందుకు విధివిధానాలను రూపొందిస్తున్నాం. ప్రతి పంటకు మద్దతు ధర ఇస్తాం.

51. ఈ సందర్భంలో మేము రైతుబంధు పథకం గురించి ఒక విషయం ఈ గౌరవ సభ ముందు ఉంచదల్చుకున్నాం. రైతుబంధు యొక్క ముఖ్య ఉద్దేశ్యం రైతుకు పెట్టుబడి సాయం అందించడమేనని గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. రైతుకు సాయం అందించడం అనేది ప్రశంసించదగిన విషయమే అయినా, ఈ పథకం పేరుతో అసలు రైతుల కన్నా పెట్టుబడిదారులు మరియు అనర్హులే ఎక్కువ లాభం పొందారని చెప్పడానికి ఎంతో చింతిస్తున్నాం. సాగు చేయని/సాగు చేయడానికి పనికిరాని కొండలు, గుట్టలు ఆఖరికి రోడ్లు ఉన్న స్థలానికి కూడా రైతుబంధు సాయం ఇచ్చారు. పెట్టుబడిదారులు, బడా రియల్ ఎస్టేట్ కంపెనీలు కొనిపెట్టుకున్న వేలాది ఎకరాలకు కూడా రైతుబంధు సాయం అందింది. ఇది అక్రమం. ఇచ్చిన జి.ఓకు విరుద్ధంగా పథకాన్ని వర్తింప చేయడం అనేది గత ప్రభుత్వానికే సాధ్యం అయింది. జరిగిన ఈ అక్రమాల కారణంగా మేము రైతుబంధు నిబంధనలను పున: సమీక్ష చేసి నిజమైన అర్హులకు రైతు భరోసా కింద ఎకరాకి 15,000 రూపాయలు అందించేందుకు కృతనిశ్చయంతో ఉన్నాము. గతంలో కన్నా భిన్నంగా మేము కౌలు రైతులకు కూడా రైతు భరోసా సాయాన్ని ఇవ్వడానికి మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నాం.

52. అదే విధంగా ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన కార్యక్రమాన్ని ఆధారంగా చేసుకుని రాష్ట్రంలో పంటల భీమా పథకాన్ని పటిష్టంగా అమలు చేయబోతున్నాం. పశ్చిమ బెంగాల్‌లో అమలు జరుగుతున్న తీరును పరిశీలించిన అనంతరం దానికి సంబంధించి తుది నిర్ణయాన్ని తీసుకుంటామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాం. రైతు బీమా పథకాన్ని కౌలు రైతులకు కూడా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అందుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందిస్తున్నాం.

53. విత్తన భాండాగారంగా ఉన్న తెలంగాణ ఇంకా ఎంతో ప్రగతిని సాధించడానికి అవకాశం ఉండి కూడా సాధించలేక పోయింది. విత్తనం నాణ్యమైనది అయితేనే రైతుకు మేలు కలుగుతుంది. విత్తనం నాశిరకంది అయితే రైతు శ్రమ అంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. పంట చేతికి రాకపోవడమే కాకుండా అప్పటి వరకూ పెట్టిన పెట్టుబడి అంతా వృథా అయిపోతుంది.

54. గత ప్రభుత్వ హయాంలో నకిలీ విత్తనాల సమస్య తీవ్రంగా ఉండేది. గత ప్రభుత్వ అచేతనం వల్ల, నకిలీ విత్తనాల వల్ల అనేక మంది రైతులు మోసపోయి ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. నాసిరకం విత్తనాలను, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు మా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. రైతుకు నష్టం చేసి ఏ విత్తన వ్యాపారినీ మా ప్రభుత్వం ఉపేక్షించదు. దీనితో బాటు నాణ్యమైన విత్తన ఉత్పత్తి విషయాల్లో పురోభివృద్ధి సాధించేందుకు సకల చర్యలు చేపడుతున్నాం. ఈ మేరకు త్వరలో ఒక నూతన విత్తన విధానం తీసుకురాబోతున్నాం. ఈ సంవత్సరంలో ఆయిల్ పాం సాగు విస్తరణ అదనంగా లక్ష ఎకరాలు పెంచడానికి తగు చర్యలు తీసుకుంటున్నాం. ఇవన్నీ రైతును రాజును చేయడానికి మేం తీసుకోబోతున్న చర్యలు.

55. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ శాఖకు 19,746 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

భూపరిపాలన

56. గత ప్రభుత్వం ఎంతో హడావుడిగా, ఎలాంటి అధ్యయనం చేయకుండా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. "**ధరణి కొంత మందికి భరణంగా మరికొంత మందికి ఆభరణంగా చాలా మందికి భారంగా మారింది**". గత ప్రభుత్వం చేసిన తప్పులతో ఎంతో మంది తమ అవసరాల కోసం సొంత భూమిని కూడా అమ్ముకోలేకపోయారు. పిల్లల పెళ్లిళ్లకు, చదువులకు ఇతర అవసరాలను తీర్చుకోలేక తీవ్ర ఆవేదన చెందారు. ఇదంతా లోపభూయిష్టమైన ధరణి పోర్టల్ కారణంగానే జరిగింది. ఇప్పుడు మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, రికార్డులు పరిశీలించిన మీదట, ఇది నిజమేనని తేలింది. అందుకే ఈ సమస్యను పరిష్కరించేందుకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిచ్చింది.

57. ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకున్నాం. ధరణి పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడానికి ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించాం. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఇంతటి కీలకమైన నిర్ణయం తీసుకుని నిపుణుల కమిటీకి బాధ్యత అప్పగించడం గతంలో ఎన్నడూ జరగలేదు.

ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ సంక్షేమం

రివరెండ్ మార్టిన్ లూథర్ కింగ్ (జూనియర్) అన్నట్లు– "నాకూ ఒక కల ఉంది. ఒక రోజున మన దేశం నిజమైన ఆదర్శాల స్వరూపంగా ఎదుగుతుందని ఆశిస్తున్నాను. మనుష్యులంతా సమానంగా సృష్టించబడ్డారు అన్న సత్యానికి ఆదర్శంగా నిలుస్తుంది, అని తలుస్తున్నాను".

58. జనాభాలో అత్యధిక శాతం మంది ఇంకా పేదరికంలోనే ఉంటే అది నిజమైన అభివృద్ధి కాదు. మన తెలంగాణ రాష్ట్రంలో గత దశాబ్ద కాలంగా పేదలకు ధనికులకు మధ్యనున్న అంతరం మరింత పెరిగింది. అందుకే, రాష్ట్ర సంపద, వనరులు ప్రజలందరికి చెందేటట్లుగా చేస్తామని మేము ఇచ్చిన హామీలను ప్రజలు విశ్వసించారు. వారి విశ్వాసానికి విఘాతం కలిగించకుండా పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతామని, వారికి నిజమైన అభివృద్ధిని అందిస్తామని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాం.

59. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలను మరింతగా అభివృద్ధి పరుస్తాం. సొంత భవనాలు లేని గురుకుల పాఠశాలలకు నూతనంగా అన్ని వసతులతో కూడిన భవనాలను నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. అన్ని గురుకుల పాఠశాలలో సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేసి దాని ద్వారా ఆదా అయిన విద్యుత్ వినియోగ చార్జీలను తిరిగి అవసరమైన చోట వాటి అభివృద్ధికే ఉపయోగిస్తాం. ఎస్సీ గురుకులాల భవన నిర్మాణాలకి 1,000 కోట్లు రూపాయలు, మరియు ఎస్టీ గురుకులాల భవన నిర్మాణాలకి 250 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించాం.

60. గురుకుల పాఠశాలల సొసైటీ ద్వారా నూతనంగా రెండు ఎం.బి.ఎ కళాశాలల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించాం. వీటి ప్రతిపాదనలను ఇప్పటికే ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (A.I.C.T.E) వారికి తగిన అనుమతి కొరకు సమర్పించడం జరిగింది. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలకు బోధనా సిబ్బంది నియామకాలు అతి త్వరలో పూర్తి చేయబోతున్నాం.

61. ఎస్సీ సంక్షేమానికి 21,874 కోట్ల రూపాయలు, ఎస్టీ సంక్షేమానికి 13,313 కోట్ల రూపాయలు మరియు మైనారిటీ సంక్షేమానికి 2,262 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

బి.సి. సంక్షేమం

62. "మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే" అని చెప్పిన మహాత్మా జ్యోతిబాపూలే అడుగుజాడల్లో

నడిచేందుకు సంకల్పించుకున్న ప్రభుత్వం మాది. ఈ దిశలోనే మేము బీసీ డిక్లరేషన్ ఇచ్చి తెలంగాణలోని వెనుకబడిన ప్రజల ఆకాంక్షలు తీర్చేందుకు ముందుకు వెళుతున్నాం. గతంలో బీసీల సంక్షేమం కోసం, విద్య కోసం ఎంతో ఘనంగా కేటాయింపులు చేసేవారు. అయితే ... కేటాయించిన నిధులు విడుదల అయ్యేవి కాదు. కేవలం ఎన్నికల సంవత్సరంలో మాత్రమే కేటాయించిన నిధులలో కొంత మేరకు విడుదల చేసేవారు. ఈ విధంగా ప్రజల్ని మభ్యపెట్టే ఒక దుష్ట సాంప్రదాయాన్ని గత ప్రభుత్వం అనుసరించింది.

63. అయితే పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, నాణ్యమైన విద్యను అందించాలనేది మా సంకల్పం. అదే విధంగా సమాజంలోని అత్యంత నిరుపేదలైన వారి కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులు ఎక్కువగా ఉండే గురుకుల పాఠశాలలపై మరింత ఎక్కువ మొత్తంలో నిధులు ఖర్చు చేయాలని నిర్ణయించాం. కేంద్రం అమలు చేస్తున్న సావిత్రీబాయి పూలే అభ్యుదయ యోజన పథకం నుంచి కూడా అదనపు నిధులు సాధించి తెలంగాణలో పకడ్బందిగా అమలు చేస్తాం.

64. బీసీ విద్యార్థులకు ఉపకార వేతనాలను క్రమం తప్పకుండా అందిస్తాం. అంతే కాదు, విదేశీ విద్యా పథకం క్రింద మరింత ఎక్కువ మంది విద్యార్థులకు చేయూత అందిస్తాం. ఈ చర్యల ద్వారా బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు మరే ఇతర విషయాల గురించి ఆలోచించకుండా విద్యాభ్యాసం చేసి జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా వారికి సహాయపడతాం. ప్రయివేటు భవనాల్లో ఉన్న బీసీ హాస్టళ్లకు ప్రభుత్వ భవనాలు కట్టిస్తాం.

65. రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన తరగతుల గురుకులాలకు స్వంత భవనాల నిర్మాణానికి ఈ బడ్జెట్‌లో 1,546 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

66. రాష్ట్రంలో ఇప్పటికి సాంప్రదాయ వృత్తులలో చాలా కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి.. వారికి నూతన సాంకేతికతలో శిక్షణ ఇచ్చి అవసరమైన పనిముట్లు అందజేస్తాం. వారు చేసిన ఉత్పత్తులకు మేలైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తూ వారి అభ్యున్నతికి సహకరిస్తాం. అదే సమయంలో వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు సహాయం చేస్తాం. వారు ఐ.ఐ.టి. మరియు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించేలా అవసరమైన శిక్షణ ఏర్పాటు చేస్తాం. భవిష్యత్తులో వారు విదేశీ ఉద్యోగావకాశాలు కూడా అందిపుచ్చుకునేటట్టు వారిని తయారు చేస్తాం.

67. ఈ బడ్జెట్‌లో బి.సి. సంక్షేమానికి 8,000 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

మహిళా శిశు సంక్షేమం

68. సమాజంలో సగభాగం మహిళలే. మహిళా సాధికారత అనేది కొందరికే పరిమితం కారాదు. ఈ కారణంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం తమ మ్యానిఫెస్టోలో సింహభాగం మహిళల గురించే హామీలు ఇచ్చింది. తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్ములను చేయాలనే ఆలోచనతోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని డిసెంబర్ 9న ప్రారంభించుకున్నాం. ఇందిరా క్రాంతి పథం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తాం.

69. **"పిల్లలు ఉద్యానవనంలో మొగ్గల్లాంటి వారు. రేపటి పౌరులు. జాతి భవిష్యత్తు నిర్మించేది వాళ్లే. కాబట్టి వారిని జాగ్రత్తగా ప్రేమగా పెంచాలి" అని భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఏనాడో చెప్పారు.** ఆ సూక్తిని పాటించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పని చేస్తుంది. పాఠశాల విద్యపై మా ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ చూపాలని నిర్ణయించింది. అవసరమైన నిధులు అందుబాటులో ఉంచడమే కాకుండా అన్ని స్కూళ్లలో డిజిటల్ క్లాస్ రూంలను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.

70. రాష్ట్రంలో ఉన్న 35,781 అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు పోషకాహారాన్ని అందించే కార్యక్రమాన్ని పటిష్టంగా చేపడుతున్నాం.

విద్యారంగం

71. తెలంగాణ రాష్ట్రాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం. అంతే కాదు, పేద వారు సైతం ఉన్నత విద్యను అందుకునే విధంగా ఫీజు రీఇంబర్స్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే. అయితే, గత ప్రభుత్వం ఫీజు రీఇంబర్స్‌మెంట్ నిధులను సరైన సమయంలో విడుదల చేయకపోవడంవల్ల ఎంతోమంది విద్యార్థులు తమ చదువు పూర్తయి కూడా కాలేజీల నుండి తమ అర్హత సర్టిఫికెట్లను పొందలేక ఎన్నోవిలువైన అవకాశాలు కోల్పోయి తీరని నష్టం చవి చూశారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన సాంప్రదాయాన్ని మరింత పకడ్బందీగా ముందుకు తీసుకువెళ్లడానికి ఈనాటి మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఫీజు రీఇంబర్స్‌మెంట్‌తో బాటుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బాల, బాలికలకు ప్రస్తుత స్కాలర్ షిప్‌లను సకాలంలో అందించేందుకు కూడా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.

72. ప్రతి మండలానికి అధునాతనమైన సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాం. కళాశాల స్థాయిలో ఉద్యోగానికి అవసరమైన మేరకు కోర్సులను ప్రవేశపెట్టి పోటీ ప్రపంచంలో తెలంగాణ విద్యార్థులు నెగ్గుకు రాగల సమర్థతను సమకూరుస్తాం. ఉన్నత విద్యామండలిని పూర్తిగా ప్రక్షాళన చేసి ఉన్నత విద్యలో ప్రమాణాలను మెరుగుపరుస్తాం. పైలెట్ ప్రాతిపదికన తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు ఈ బడ్జెట్‌లో 500 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

73. రాష్ట్రంలో సాంకేతిక విద్యను మరింత పటిష్ఠంగా మరియు పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సమాయత్తం చేయడానికి మన రాష్ట్రంలోని 65 ఐ.టి.ఐ.లను ప్రయివేటు సంస్థల భాగస్వామ్యంతో ఒక బృహత్తర ప్రణాళిక అమలు పరచబోతున్నాం. ఈ రంగంలో అనుభవం ఉన్న ప్రముఖ జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థలు ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. ఇతర రాష్ట్రాలలో మన అధికారుల బృందంతో అధ్యయనం చేయించి మనకు అవసరమైన రీతిలో ఒక ఉత్తమమైన ప్రణాళిక తయారు చేయడం జరిగింది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఐ.టి.ఐ.లకు కొత్త సాంకేతిక పరికరాలు అందించడం, వాటిని ఉపయోగించేందుకు అవసరమైన శిక్షణను, కొత్తకోర్సుల రూపంలో అందిస్తాం. ఈ ఐ.టి.ఐ.లలో అదనంగా సీట్లు పెంచి ఎక్కువ మంది విద్యార్థులకు శిక్షణను అందిస్తాం. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులకు వంద శాతం ఉద్యోగాలు పొందేలా ప్రణాళిక ఉంటుంది. ఈ పథకానికి మంత్రివర్గ ఆమోదం కూడా లభించిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

74. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. గుజరాత్, ఢిల్లీ, ఒడిశా రాష్ట్రాలలోని స్కిల్ యూనివర్సిటీలను అధ్యయనం చేసేందుకు అధికారుల బృందం ఇటీవల పర్యటన జరిపింది. ఆయా రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధానాలను పరిశీలించి అత్యుత్తమ విధానాలను మన రాష్ట్రంలో అమలు జరిపేందుకు ప్రయత్నిస్తున్నాం. ఉస్మానియా విశ్వవిద్యాలయం మొదలుకొని రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను ప్రోత్సహించడానికి మౌలిక సదుపాయాల కల్పనకు 500 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

75. విద్యారంగానికి ఈ బడ్జెట్‌లో 21,389 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

వైద్య ఆరోగ్యం

76. ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నాం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకాన్ని పెరిగిన వైద్య ఖర్చులకు అనుగుణంగా, ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా మరింత విస్తృతపరిచి 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం పొందేలా ఇప్పటికే ప్రారంభించాం.

77. మా ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న సూపర్ స్పెషాలిటి మరియు ఇతర ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీల నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేసి వాటిని త్వరలోనే పూర్తి చేస్తుంది. హైదరాబాద్‌లో వైద్యసేవలు విస్తృతపరిచేందుకు వీలుగా నిమ్స్ వైద్యశాల విస్తరణను పూర్తి చేసేందుకు తగిన నిధులు కేటాయిస్తాం. పాతబస్తీలోని చారిత్రాత్మక ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తాం. ప్రకటనలకే పరిమితి అయిన వైద్యరంగంని సిబ్బంది నియామకాలను తగిన కాలపరిమితితో పూర్తి చేస్తాము. మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 6,956 నర్సింగ్ ఆఫీసర్ల నియామకాల ప్రక్రియను పూర్తి చేసి వారికి నియామక పత్రాలను అందచేయడం జరిగింది. ప్రభుత్వ వైద్యశాలలను మరింత పటిష్టపరచి, వాటి నిర్వహణకు కావలసిన నిధులను మంజూరు చేస్తాము. నూతన వైద్యకళాశాలలకు అవసరమైన సిబ్బందిని మరియు వనరులను సమకూరుస్తాము.

78. వైద్యారంగానికి ఈ బడ్జెట్‌లో 11,500 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

యువజన సంక్షేమం

79. యువకులను రెచ్చగొట్టడం కాదు... అక్కున చేర్చుకుంటాం... వారికి ఆసరాగా ఉంటాం... ఆదుకుంటాం.. స్వేచ్ఛాయుత తెలంగాణలో ఆత్మగౌరవంతో బతికే ఏర్పాట్లు చేస్తాం.... యువతే దేశానికి భవిష్యత్తు.... అంటూ కూనిరాగాలు తీయడం కాదు... చిత్తశుద్ధితో వారి మెరుగైన జీవితానికి బాటలు వేస్తాం. ఇది మా వాగ్దానం మాత్రమే కాదు.... ఇది మా విధానం....

80. గత ప్రభుత్వం చేసిన పనులతో యువతలో ఆత్మస్థైర్యం దెబ్బతిన్నది. వారు భవిష్యత్తుపై ఆశను కోల్పోయారు. వారి భవిష్యత్తుకు మేం గ్యారెంటీ ఇచ్చాం. అందుకే రాష్ట్రంలోని యువత మొత్తం మా వెనుక నిలిచింది. మమ్మల్ని గెలిపించింది. ఈ నిజం మాకు తెలుసు కాబట్టి బాధ్యతగా ఉంటాం.

81. చెప్పిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల విషయంలో జాబ్ క్యాలెండర్ తయారు చేసే ప్రక్రియ ప్రారంభించాం. మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నాం. దాదాపు 15 వేల మంది కానిస్టేబుళ్ల రిక్రూట్‌మెంట్ అతి త్వరలో పూర్తి చేసి, నియామక పత్రాలు ఇవ్వబోతున్నాం. ఇప్పటికే నోటిఫికేషన్‌లో చేర్చినవి కాకుండా అదనంగా 64 గ్రూప్ వన్ ఉద్యోగాల భర్తీకి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. పది సంవత్సరాలు పాలించిన గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఒక్క గ్రూప్ వన్ ఉద్యోగం కూడా నియామకం చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడింది.

82. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమీషన్ సరైన దారిలో నిరుద్యోగ యువత ఆకాంక్షలను నేరవేర్చే విధంగా పనిచేయడానికి ప్రక్షాళన చేయడం జరిగింది. టి.యస్.పి.ఎస్.సి. తన కర్తవ్యం నిర్వహించడానికి అవసరమైన 40 కోట్ల రూపాయలు ఆర్థిక వనరులను, అదనపు సిబ్బందిని ఇప్పటికే మంజూరు చేశాం.

కార్మిక సంక్షేమం

83. తెలంగాణ రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నది.. సంఘటిత కార్మికులకు, అసంఘటిత కార్మికులకు అందించే సాయాన్ని మరింత పకడ్బందిగా అందుబాటులో ఉంచుతాం. నిబంధనలను సరళీకరించడం ద్వారా ఎక్కువ మందికి లాభం చేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

84. మా ప్రభుత్వం గిగ్ వర్కర్ల సంక్షేమానికి కూడా పునాదులు వేసింది. గిగ్ వర్కర్ అంటే ఒక తాత్కాలిక ఉద్యోగి లాంటి వాడు. సాంప్రదాయ ఉద్యోగులవలే కాకుండా, గిగ్ ఎకానామీ కార్మికులకు, పూర్తి సమయ ఉద్యోగికి ఉండే భద్రత, ప్రోత్సాహకాలు మరియు ఉద్యోగ ప్రయోజనాలు ఉండవు. వారికి ఏదైనా ప్రమాదం సంభవించి ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబం మొత్తం రోడ్డున పడుతుంది. అందుకే మా ప్రభుత్వం, ప్రమాదవశాత్తూ మరణించిన వారికి ఈ సామాజిక భద్రత స్కీమ్ కింద 5 లక్షల రూపాయల ప్రమాద బీమా

పథకాన్ని వర్తింపచేస్తూ డిసెంబర్ 30, 2023న ఉత్తర్వులు జారీ చేశాం.

చేనేత

85. తెలంగాణ రాష్ట్రం చేనేత కార్మికులకు పుట్టినిల్లు. తెలంగాణకు గర్వకారణంగా ఉన్న చేనేత పరిశ్రమను ప్రోత్సహించడం అంటే తల్లి తెలంగాణ ముద్దుబిడ్డల్ని గౌరవించుకోవడమే. తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో వివిధ రకాల చేనేత కార్మికులు ఉన్నారు. మన చేనేత అన్నలు చేసే ప్రతి పని ప్రత్యేకమే... ప్రతి వస్త్రం అద్భుతమే.

86. రాష్ట్ర ప్రభుత్వం తరపున చేనేత కార్మికులకు సంబంధించి అత్యంత కీలకమైన నిర్ణయాన్ని తీసుకున్నాం. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన వస్త్రాలను, స్కూలు విద్యార్థులకు అందించే స్కూలు యూనిఫారంలను ఒకే చోటు నుంచి కొనుగోలు చేస్తున్నది. ఈ పద్ధతిని సమూలంగా మార్చి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికుల నుంచి కొనుగోలు చేయాలని అనుకుంటున్నాము. ఇందుకు సంబంధించిన నియమ, నిబంధనలు రూపొందించేందుకు, చేనేత కార్మికులు లాభం పొందే విధంగా ఉండేందుకు తగిన సూచనలు, సలహాలు తీసుకోవడానికి త్వరలో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నాము. చేనేత కార్మికులు ఈ సమావేశంలో అందించే అతి విలువైన సలహాలను మా ప్రభుత్వం వినమ్రంగా స్వీకరిస్తుంది. వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తుంది. అగ్గిపెట్టెలో పట్టే చీర నేసిన తెలంగాణ అద్భుత చేనేత కళా వైభవాన్ని తిరిగి ఈ ప్రపంచం ముందు ఉంచుతాం.

విద్యుత్ రంగం

87. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం అనేది కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించిన విధానం. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఈ ఉచిత విద్యుత్ పథకంతో ఎంతో ఆనందంగా ఉండేవారు. తెలంగాణ రాష్ట్రంలో అప్పటి వరకూ కొనసాగిన రైతు ఆత్మహత్యలు ఆగిపోవడానికి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ విషయంలో అనుసరించిన వ్యూహాత్మక విధానాలే అనే విషయం మేము ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం. రాష్ట్రంలోని రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

88. రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకి "గృహ జ్యోతి" పథకం కింద 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందచేసేందుకు ఇప్పటికే మంత్రివర్గ నిర్ణయం జరిగింది. దానిని అమలు చేసే సత్వర చర్యలు చేపడుతున్నాము. ఈ పథకానికి బడ్జెట్‌లో 2,418 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

89. రాష్ట్రంలో ట్రాన్స్ కో మరియు డిస్కమ్‌లకి ఈ బడ్జెట్‌లో 16,825 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

అడవులు మరియు పర్యావరణం

90. తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం విశేష ప్రాధాన్యతనిస్తున్నది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించడానికి ప్రజల సహకారంతో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ సంవత్సరంలో ప్రభుత్వం బయోడైవర్సిటి మేనేజ్మెంట్ కమిటీలను పతిష్టపరచడం, పర్యావరణ అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. అంతేకాకుండా, తెలంగాణ మత్స్య సంపద వైవిధ్యం, వెదురు పంటల సంరక్షణ మరియు పునరుజ్జీవం, చిత్తడి నేలల సంరక్షణకి సంబంధించిన కార్యక్రమాలు చేయబోతున్నాం.

గృహ నిర్మాణ శాఖ

91. రాష్ట్రంలో అవసరమైన వారందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి ఇస్తామని గత ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని గాలికి వదిలివేసింది. గత ప్రభుత్వం చెప్పిన విషయాలు విని తెలంగాణ రాష్ట్ర ప్రజలు డబుల్ బెడ్ రూం ఇండ్లపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రజల అవసరాలను, ఆశలను గత ప్రభుత్వం వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంది.

92. కానీ, మా ప్రభుత్వం, ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం అందించడానికి అవసరమైన కార్యాచరణ మొదలు పెడుతున్నది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద పొందగలిగిన నిధులను గత ప్రభుత్వం వినియోగించు కోలేకపోయింది. అందుకోసమే ఇప్పుడు కేంద్రం నుంచి అత్యధిక నిధులు రాబట్టి వాటిని తెలంగాణ ప్రజలకు మరింత ఎక్కువ లబ్ధి చేకూర్చేలా వినియోగిస్తాం. ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతీ నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున మంజూరు చేస్తామని తెలియజేయడానికి ఎంతో సంతోషిస్తున్నాం. ఈ పథకానికి బడ్జెట్‌లో 7,740 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

రోడ్లు మరియు భవనాలు

93. రహదారులే ప్రగతికి సూచికలు. అందుకోసమే ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ లైన్ కనెక్టివిటీని అభివృద్ధిపరచేందుకు రాష్ట్రప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇప్పటి వరకూ ఇలా అనుసంధా నించబడని ప్రాంతాలకు అధిక ప్రాధాన్యతనిస్తాం. నదులపైనా, వాగులపైనా ఇప్పటి వరకూ కనెక్టివిటీ లేని ప్రాంతాలను ఎంపిక చేసుకుని నూతన బ్రిడ్జిల నిర్మాణం ద్వారా అనుసంధానం చేస్తాం. మరీ ముఖ్యంగా గిరిజన ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీని కల్పిస్తాం. గ్రామీణ ప్రాంతాలలోని రోడ్లను మరింత మెరుగ్గా తీర్చిదిద్దడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త రూపు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాం.

94. జిల్లా కేంద్రాలలో ఇంకా పూర్తి కాని కలెక్టరేట్ భవనాలను సత్వరమే పూర్తి చేస్తాం. వివిధ శాసనసభ నియోజకవర్గ కేంద్రాలలో గౌరవ ఎమ్మెల్యేల కార్యాలయాల నిర్మాణం పూర్తి చేస్తాం. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో భూ సేకరణకి అవసరమైన నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనేది మా లక్ష్యం.

నీటి పారుదల

95. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఈ పది సంవత్సరాల కాలంలో నీటిపారుదల రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించి ఉండాల్సింది. పచ్చని పైర్లతో తెలంగాణ భూభాగం కళకళలాడాల్సి ఉంది. అయితే గత పదేండ్లలో జరిగిన తప్పిదాలు నీటిపారుదల రంగంలో సాధించాల్సిన ప్రగతికి అవరోధాలుగా మారాయి. ఈ కఠోర వాస్తవం గ్రహించినప్పుడే మనం భవిష్యత్తులో ఇటువంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకోగలుగుతాం. అందుకే ఈ విషయాలను మొహమాటం లేకుండా ప్రస్తావిస్తున్నాం.

96. నీటిపారుదల రంగ నిపుణుల సూచనలు పట్టించుకోకుండా, మేధావుల సలహాలు పాటించకుండా కేవలం మనకు తెలిసిందే వేదం అన్న రీతిలో గత ప్రభుత్వం వ్యవహరించిందనడంలో సందేహం లేదు. ఏదైనా రాష్ట్రం నీటిపారుదల రంగంపై విశేష శ్రద్ధ చూపిస్తే అద్భుతాలు సాధించడానికి పదేండ్ల కాలం సరిపోతుంది. అయితే ఈ దశాబ్ద కాలంలో అనుసరించిన "ఒంటెద్దు పోకడ" సాగునీటి రంగాన్ని, ఆర్థిక రంగాన్ని అతలాకుతలం చేసింది.

97. కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్టులు నిర్మించే విధానం తెలంగాణకు శాపంగా మరింది. లక్షల కోట్ల రూపాయల ఖర్చులో అవినీతి ఎంతో తేల్చాల్సిన బాధ్యత మాపై పడింది. అందుకే కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల నిర్మాణంలో జరిగిన నాణ్యతా లోపం, అవినీతి కార్యక్రమాలు, అనాలోచిత విధానాల అవకతవకలపై విచారణ జరిపిస్తామని మేం ప్రజలకు మాట ఇచ్చాం. ఆ మాట నిలబెట్టుకునే దిశగా కార్యాచరణ ఉంటుంది.

98. కృష్ణా మరియు గోదావరి జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావలసిన నీటి కేటాయింపులకోసం ఎక్కడ కూడా రాజీ పడకుండ పోరాటం చేసి, తెలంగాణ రైతుల ప్రయోజనాలు కాపాడడానికి ఎంత దూరం అయినా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాము.

99. గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత – చేవేళ్లను పూర్తి చేసి ఎగువ ప్రాంతాలైన ఆదిలాబాద్ మరియు ఇతర జిల్లాలకు సాగునీరు ఇవ్వాలన్నది మా ప్రభుత్వ లక్ష్యం. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులలో తక్కువ ఖర్చుతో తొందరగా పూర్తి చేయగలిగి ఎక్కువ ఆయకట్టుకి నీరు అందించే వాటిని సత్వరమే పూర్తి చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. వాటిలో – AMR శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, జవహర్ నెట్టంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, కోయిల్ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, ఎస్ఆర్ఎస్పి ఇందిరమ్మ వరద నీటి కాల్వ, జె. చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్‌స్కీమ్, కొమురం భీం మరియు చిన్న కాళేశ్వరం ఉన్నాయి.

100. ఈ బడ్జెట్‌లో నీటిపారుదల శాఖకు 28,024 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాం.

దేవాదాయ, ధర్మాదాయం

101. పవిత్ర పుణ్య క్షేత్రాలైన వేములవాడ, భద్రాచలం, బాసర, జమాలాపురం (చిన్న తిరుపతి), ధర్మపురిలను మరింత ఆకర్షణీయంగా, భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అందుకు అవసరమైన కార్యాచరణ త్వరలో ప్రారంభం కాబోతున్నదని తెలియచేయడానికి సంతోషిస్తున్నాం. ప్రముఖ పుణ్యక్షేత్రాలను అనుసంధానం చేస్తూ టూరిజం సర్క్యూట్‌లను ఏర్పాటు చేసేందుకు కూడా సత్వర చర్యలు తీసుకుంటాం. దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన వేలాది ఎకరాల అన్యాక్రాంత భూములను గుర్తించి వాటిని పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

102. మన గిరిజనుల పెద్ద పండుగైన మేడారం జాతర ఘనంగా నిర్వహించబోతున్నాం. దేశంలోనే అతి పెద్ద అడవి బిడ్డల జాతరలో సమ్మక్క – సారలమ్మ తల్లులను దర్శించుకోవడానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే జనం కోసం అన్ని సౌకర్యాలను కల్పించాం. 110 కోట్ల రూపాయల నిధులను కూడా విడుదల చేశాం. భక్తులు సులభంగా బంగారం మొక్కులు చెల్లించుకొనేందుకు వీలుగా ఆన్ లైన్ పోర్టల్ కూడా ప్రారంభించాం.

పర్యాటకం

103. తెలంగాణ రాష్ట్రానికి ఎనలేని వారసత్వ సంపద ఉన్నది. మనం చేయాల్సిందల్లా వాటిని కాపాడి భావితరాలకు అందివ్వడమే. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడే అడవులు, నిత్యం పారే సెలయేళ్లు, ఆకాశం నుంచి దుమికే ఎత్తిపోతలు, చరిత్రకు సాక్ష్యాలుగా కోటలు, భక్తి పారవశ్యాన్ని పంచే... పెంచే దేవాలయాలు... కొలనుపాక జైన్ మందిరం, నాగార్జున సాగర్, నేలకొండ పల్లి బౌద్ధ స్థూపాలు, ఒక్కటేమిటి తెలంగాణ తల్లి ఒడిలో ఇలాంటి అపురూప చిత్రాలు ఎన్నో... అలాంటి ప్రదేశాలను పర్యాటక ప్రాంతాలుగా రూపుదిద్దితే భావితరాలు కూడా వాటిని కాపాడుకుంటాయి.

104. ఇంతటి ఘనమైన ఆశయంతో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు నూతన విధానాన్ని రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పర్యాటక ప్రాంతాలుగా వీటిని గుర్తించి అభివృద్ధిపరచుకుంటే లక్షలాది మందికి ఉపాధి దొరుకుతుంది. పర్యాటకులను ఎక్కువగా ఆకర్షించడం ద్వారా ఆదాయం ఒనగూరుతుంది. ఇన్ని లాభాలున్న పర్యాటక రంగం ఇక పరుగులు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటాం.

105. రాష్ట్రదేవాదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో టెంపుల్ టూరిజం విధానాన్ని తీసుకువస్తాము. ఈ విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రముఖ దేవాలయాలకు యాత్రికులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా సౌకర్యాలు విస్తరిస్తాం. రాష్ట్రంలో వృధాగా ఉన్న పర్యాటక శాఖ ఆస్తులను లాభసాటిగా మార్చేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించాం. అనువైన అటవీ ప్రాంతాలను ఎంపిక చేసుకుని పర్యావరణహితంగా ఉండేలా వాటిని పర్యాటక స్థలాలుగా తీర్చిదిద్దుతాం. వాటిని, ఐటీ ఇండస్ట్రీతో అనుసంధానం చేస్తాం...

106. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి

పరచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ములుగు జిల్లాలో రామప్ప దేవాలయం పరిసరాల్లోని శిథిల దేవాలయాలను పునరుద్ధరించేందుకు కార్యాచరణ రూపొందించాం. ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడం ద్వారా రామప్ప దేవాలయం యొక్క విశిష్టత మరింత పెరుగుతుంది.

సినిమాటోగ్రఫీ

107. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విధంగా ఇక నుంచి నంది అవార్డును "గద్దర్" అవార్డు పేరుతో చిత్ర మరియు టీవీ కళాకారులకు అందచేయబోతున్నాము. ప్రజా యుద్ధ నౌక గద్దరన్నకు ఇది మేమిచ్చే నివాళి. గద్దరన్నను గౌరవించుకోవడం అంటే తెలంగాణ సంస్కృతిని, ప్రగతిశీల భావజాలంతో సమాజాన్ని చైతన్య పరిచే ప్రజా కవులని, ప్రజాగాయకులని గౌరవించుకోవడమే. అందుకే ఇక నుంచి గద్దర్ అవార్డులు తెలంగాణ కళాకారుల కీర్తిపతాకను ప్రపంచానికి చాటి చెబుతాయి.

ప్రణాళిక (ప్లానింగ్)

108. రాష్ట్రంలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సత్వర అభివృద్ధి సాధించేందుకు, ప్రజా అవసరాలను గుర్తించి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సంబంధిత మంత్రులు తగిన చర్యలు తీసుకోవడానికి వీలుగా అవసరం మేరకు నిధులు అందుబాటులో ఉంచుతున్నాం. నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమం కింద గత ప్రభుత్వం నిధులు కేటాయించడమే కానీ అవసరం మేరకు విడుదల చేయలేదు. ఇక నుంచి ఆ పరిస్థితి లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శాంతి భద్రతలు

109. రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడం మా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. శాంతిభద్రతలు అదుపులో ఉంటే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను నిరాటంకంగా అందించే అవకాశం ఉంటుంది. గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగం ఎక్కువైంది. ఎంతో మంది యువతీ, యువకులు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారు. ఇది ఏ మాత్రం ఉపేక్షించే అంశం కాదు.

110. అందుకే రాష్ట్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నాం. రాష్ట్రంలో గత నెలరోజులుగా మన పోలీసులు, ఆబ్కారీ అధికారుల దాడుల్లో పెద్ద మొత్తంలో పట్టుకున్న గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాలే మా కార్యాచరణకు నిదర్శనం. మాదక ద్రవ్యాల నిరోధక బృందాలకు అవసరమైన నిధులను, సిబ్బందిని కేటాయించాం. తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వినియోగం అనే మాటే ఉత్పన్నం కాకూడదు. ప్రజల్లో అవగాహన పెంచి మాదక ద్రవ్యాల మహమ్మారి బారిన పడకుండా తెలంగాణ యువతను కాపాడుతాం. ఈనెల 4వ తేదిన జరిగిన రాష్ట్రమంత్రి వర్గ సమావేశంలో హుక్కా బార్లను కూడా నిషేధించాం. తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుతామని మీ అందరికి తెలియచేస్తున్నాం.

111. ఎంతో కాలం పెండింగ్‌లో ఉన్న నూతన హైకోర్టు భవన సముదాయానికి వంద ఎకరాల స్థలాన్ని కేటాయించడమయినది. న్యాయ వ్యవస్థ పటిష్టతకు మేం తీసుకుంటున్న ఈ చర్యతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందనడంలో సందేహం లేదు.

అధ్యక్షా....

112. చివరగా ఒక విషయం మీ ద్వారా వినమ్రంగా ఈ గౌరవ సభకు రాష్ట్రప్రజానికానికి స్పష్టం చేయదలచుకొన్నాం. గొప్ప ఆశలు, ఆశయాలు ప్రతి ఒక్కరికి ఉంటాయి. కాని, వాటిని నెరవేర్చుకునే ధైర్యం, కష్టపడేతత్వం మరియు నైతిక విలువలతో కూడిన నిబద్ధత ఉన్నప్పుడే ఈ ఆశయాలు సాకారం అవుతాయి. ఇవన్నీ కూడా మా ప్రభుత్వానికి ఉన్నాయి. ప్రతి తెలంగాణ బిడ్డ గర్వపడేలా మేము ఫిబ్రవరి 4, 2024న రాష్ట్ర మంత్రి వర్గ భేటీలో ఈ అంశాలు ఆమోదించాం.

✦ ప్రముఖ తెలంగాణ కవిశ్రీ అందెశ్రీ వ్రాసిన "జయ జయహే తెలంగాణ, జననీ జయకేతనం" అనే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాము.

✦ మన రాష్ట్ర వాహన రిజిస్ట్రేషన్ కోడ్ టి.ఎస్. నుండి టి.జి.కి మార్చాం.

✦ రాచరిక ఆనవాళ్లతో ఉన్న రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని మారుస్తూ, భారత రాజ్యాంగ స్ఫూర్తితో, ప్రజాస్వామ్యం మరియు తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేటట్లుగా తీర్చిదిద్దడానికి నిర్ణయించాం.

✦ తెలంగాణ తల్లుల ప్రతిరూపం ఉట్టిపడేటట్టు తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించడానికి నిర్ణయించాం.

113. ఈ నిర్ణయాలు తెలంగాణ బిడ్డలుగా మనందరి అస్థిత్వాన్ని కాపాడేవి, మన గౌరవాన్ని పెంచేవి. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానీకానికి మా ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతూ, వారి ఆశలు నెరవేర్చుతామని, ఇందిరమ్మ రాజ్యం సాకారం చేస్తామని మరొక్కసారి తెలియజేసుకుంటున్నాం.

ఓట్-ఆన్-అకౌంట్ ప్రవేశ పెట్టడానికి కారణం

114. మా ప్రభుత్వం ప్రవేశ పెట్టే తొలి బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌గా పెట్టడం మాకు కొంత అయిష్టంగానే ఉంది. కానీ, కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1, 2024న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టింది. మొదటి నుంచే మా ప్రభుత్వానికి, నిధులు ఎలా సమకూర్చుకోవాలనే విషయం మీద స్పష్టమైన అవగాహన ఉంది. దానిలో భాగంగానే, కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలకు విడుదల చేసే నిధులను సాధ్యమైనంత ఎక్కువగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలనే స్పష్టత ఉంది. అలాంటప్పుడు కేంద్ర ప్రభుత్వం యొక్క పూర్తి స్థాయి బడ్జెట్‌లో, వివిధ రంగాలవారిగా కేటాయింపులు జరిగినప్పుడే, మన రాష్ట్రానికి ఎంతమేరకు ఆ నిధులలో వాటా వస్తుందనేది అంచనా వేయగలుగుతాము. అందువల్లే, కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాతనే రాష్ట్రంలో కూడా పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించాం.

115. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నది. ఈ బడ్జెట్ లక్ష్యం ఒక్కటే, అదేమిటంటే తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రస్తావించిన విధంగా ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని బడుగు, బలహీనులను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం.

116. నీళ్లు నిధులు, నియామకాలు అనే మూడు అత్యంత ప్రధానమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన పెంచడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధిస్తాం.

117. గత పాలకులు ప్రభుత్వ ఖజానాను దివాలా తీయించారు. ప్రణాళిక లేకుండా, హేతుబద్ధత లేకుండా వారు చేసిన అప్పులు ఇప్పుడు పెద్ద సవాళ్లుగా మారాయి. అయితే ప్రణాళికాబద్ధమైన ఆలోచనలతో, సహేతుకమైన కార్యాచరణతో ఈ సవాళ్లను మేం అధిగమిస్తామని ఈ సందర్భంగా మీకు తెలియచేసుకుంటున్నాను.

118. మా ప్రభుత్వం దుబారా వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టు లాంటి నిరర్ధకమైన ఆస్తులు పెంచుకుంటూ, వాటిని తెలంగాణ ప్రజలకు భారంగా చేయడం మా విధానం కాదు. కేవలం తెలంగాణ ప్రజలు అభివృద్ధి చెందడం, వారు సంతోషంగా ఉండటం మాత్రమే మా లక్ష్యాలు. దీనికి అనుగుణంగానే మా ప్రభుత్వ విధానాలు ఉంటాయని నేను ఈ బడ్జెట్ ప్రతిపాదనల ద్వారా మరొక్కమారు స్పష్టం చేస్తున్నాను.

అధ్యక్షా,

119. 2024-25 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు సభకు సమర్పించదలుచుకున్నాను.

2022-23 అకౌంట్లు

120. 2022-23 ఆర్థిక సంవత్సరం లెక్కల ప్రకారం 2,04,523 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. రెవెన్యూ మిగులు 5,944 కోట్ల రూపాయలు. ద్రవ్యలోటు 32,557 కోట్ల రూపాయలు.

2023–24 సవరించిన అంచనాలు

121. సవరించిన అంచనాల ప్రకారం, 2023–24 సంవత్సరానికి చేసిన మొత్తం అంచనా వ్యయం 2,24,625 కోట్ల రూపాయలు. ఇందులో రెవెన్యూ వ్యయం 1,69,141 కోట్ల రూపాయలు కాగా మూలధన వ్యయం 24,178 కోట్ల రూపాయలు. సవరించిన అంచనాల ప్రకారం రెవెన్యూ ఖాతాలో మిగులు 9,031 కోట్ల రూపాయలు, ద్రవ్యలోటు 33,786 కోట్ల రూపాయలు.

2024–25 ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అంచనాలు

122. 2024–25 ఆర్థిక సంవత్సరానికి ఓట్–ఆన్ అకౌంట్ మొత్తం వ్యయం 2,75,891 కోట్ల రూపాయలు, రెవెన్యూ వ్యయం 2,01,178 కోట్ల రూపాయలు, మూలధన వ్యయం 29,669 కోట్ల రూపాయలుగా ప్రతిపాదిస్తున్నాను.

123. 2024–25 సంవత్సరానికి ఓట్–ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదనను సభ ఆమోదం కోసం ప్రవేశ పెడుతున్నాను.

జై తెలంగాణ........... జైహింద్........

1

شری بھٹی وکرامارکا ملّو

عزت مآب نائب وزیر اعلیٰ و وزیر مالیہ کی ریاستی مقنّنہ میں

مالیاتی سال ۲۵-۲۰۲۴ کے لئے علی الحساب موازنہ پر تقریر

بتاریخ: ۱۰ر فروری ۲۰۲۴

عزت مآب اسپیکر صاحب!

تلنگانہ ریاست کی تیسری قانون ساز اسمبلی کے پہلے موازنہ اجلاس میں آپ سب کا خیر مقدم کرتے ہوئے میں تلنگانہ کے عوام کے روبرو حالیہ انتخابات میں ان کے حرکیاتی فیصلے پر بطور احترام اپنا سر خم کرتا ہوں ۔ ہم دستور کی اس روح کے ساتھ آپ کے روبرو حاضر ہیں......

''تحفظ برائے اس کے تمام شہریان'

انصاف' سماج' معیشت' سیاسی آزادی برائے

اظہار رائے' مذہبی عقیدہ اور عبادت'

مواقع اور موقف کی مساوات

۲۔ میں اس باوقار ایوان کے روبرو تلنگانہ شہیدوں کی تمناؤں کے حصول کے لئے ہماری حکومت کا لائحہ عمل پیش کر رہا ہوں ۔ تلنگانہ کی عوام سابقہ حکومت کی آمرانہ ذہنیت کا خاتمہ کرنے کے بعد' جہاں عوام کی مشقت سے صرف چند ہی فیضیاب ہو رہے تھے' اب حقیقی ترقی کی سمت پیش قدمی کر رہے ہیں ۔ ہماری ریاست' طلباء' کسانوں اور کئی دیگر کی قربانیوں کے ذریعہ قائم کردہ بنیادوں پر جو دس سال قبل قائم ہوئی' صرف اب حقیقی جمہوریت کا مشاہدہ کر رہی ہے ۔

۳۔ حقیقی آزاد ریاست تلنگانہ میں ہماری حکومت کے پہلے موازنہ کی پیشکشی میرے لئے باعث مسرت اور باعث فخر ہے ۔ ہماری حکومت نے عوام کو مساوری مواقع فراہم کرنے اور کسانوں' نوجوانوں اور غریب خواتین کی زندگیوں کو تابناک بنانے کے لئے اقدامات کا آغاز کر دیا ہے ۔

2

۴۔ میں، اس پس منظر میں، ہمارے بابائے قوم مہاتما گاندھی کے سنہرے الفاظ یاد دلانا چاہتا ہوں۔انھوں نے کہا تھا:

تمہاری فکر سے تمہارے خیالات بنتے ہیں

تمہارے خیالات تمہارے الفاظ بنتے ہیں

تمہارے الفاظ تمہارے افعال ہوں گے۔

تمہارے افعال تمہاری عادتیں بنتے ہیں،

تمہاری عادتیں تمہارے اقدار بنتے ہیں،

تمہارے اقدار تمہاری قسمت بنتے ہیں۔''

۵۔ تلنگانہ کے عوام نے ان کی زندگیوں میں ایک معیاری تبدیلی سے متعلق ہمارے عہد کی وجہ سے ہم پر یقین کیا ہے۔حکومت اس بھروسہ کو قائم رکھنے کے لئے خواہ جو بھی جدوجہد کرنا پڑے کرے گی۔ ہماری حکمرانی نے حکمرانوں اور عوام کے درمیان عائد آہنی رکاوٹوں کو منہدم کرتے ہوئے لفظی و معنوی دونوں اعتبار سے بالکل درست شروعات کی ہے۔

۶۔ اس مرحلہ میں، ہمارا فریضہ ہے کہ تلنگانہ کے ۴ کروڑ عوام کے حق میں اس وقت کی یو پی اے حکومت، صدر نشین یو پی اے شریمتی سونیا گاندھی اور اس وقت کے عزت مآب وزیر اعظم ہند ڈاکٹر منموہن سنگھ کا شکریہ ادا کریں جنھوں نے ۲۰۱۴ میں علیحدہ ریاست تلنگانہ کے قیام کے عمل میں اہم ترین کردار ادا کیا تھا۔ ہماری یہ بھی ذمہ داری ہے کہ ان شہیدوں کو خراج عقیدت پیش کریں جنھوں نے ہماری ریاست کے لئے اپنی جانیں قربان کی ہیں۔ میں تلنگانہ کے عوام کی بہبود کے لئے کام کے تئیں ہمارے عہد کا اعادہ کرتا ہوں۔

۷۔ میں یہ محض رسمی طور پر نہیں کہہ رہا ہوں۔ یہ وہ بات ہے جو میں اپنے دل کی گہرائیوں سے کہہ رہا ہوں۔عزت مآب وزیر اعلیٰ شری ریونت ریڈی، میرے کابینی رفقاء ریاست کے عوام کی تمناؤں کی تکمیل میں سر مو پس و پیش نہیں کریں گے۔

۸۔ تلنگانہ میں حال ہی میں اختتام پذیر اسمبلی انتخابات میں، ہم نے وعدہ کیا تھا کہ ہم ریاست تلنگانہ میں اندرماں راجیم لائیں گے۔ہم نے اپنی پالیسی واضح کردی تھی کہ ہماری حکمرانی میں کوئی جبر و دباؤ اور آمریت نہیں ہوگی۔ ہم نے عوام کی بہبود کے لئے چھ ضمانتوں کا اعلان کیا تھا۔اقتدار سنبھالنے کے فوری بعد، ہماری حکومت کا سب سے پہلا فیصلہ ہماری جانب سے دی گئی چھ ضمانتوں کے لئے قانونی موقف عطا کرنا تھا۔ یہ ہمارے عزم اور عہد کا ثبوت ہے۔جیسا کہ آدم اسمتھ نے کہا ''انسانی زندگی کے مجموعی معیارات کو بلند کرنے کے لئے کوئی ہمہ جہت منصوبہ کی حیثیت سے کوئی چیز نہیں ہے۔ بلکہ اسے ریاست میں دستیاب وسائل سے مختلف کارآمد ذرائع سے حاصل کیا جاسکتا ہے۔

۹۔ تاہم ریاست سنگین معاشی صورتحال میں ہے۔ہم نے پہلے ہی قرطاس ابیض کے ذریعہ تلنگانہ کے عوام کے روبرو حقائق پیش کردیئے ہیں۔حتیٰ کہ ہماری جیسی ایک خوشحال ریاست بھی قبل ازیں حکمرانوں کی کارستانیوں کے سبب بھیک کے کشکول میں تبدیل ہوگئی ہے۔ ریاست کی معیشت بری طرح متاثر ہوئی ہے۔ ریاست میں انفرااسٹرکچر کی ترقی پر خرچ کرنے کے بجائے' حکومت نے اسے غیر ضروری سرگرمیوں میں جھونک دیا۔حکومت کا اعتبار مجروح ہوگیا جب کہ وہ اپنی جانب سے لاحق کئے جانے والے مصارف کے بلز کی ادائیگی میں خاطی تھی۔

۱۰۔ یہ بڑی مناسب وجہ تھی' جس کی بناء تلنگانہ کے عوام نے سابقہ حکومت کو یکسر مسترد کردیا اور ہماری متحرک جمہوریت پر کھل کر اظہار خیال کیا۔حکومت کے مالیات کو پٹری پر واپس لانے کی غرض سے' ہم نے فاضل اخراجات کو ختم کردیا ہے اور ہم مالیاتی نظم وضبط برقرار رکھنا اور عوامی بہبود کو ترجیح دینا چاہتے ہیں۔ سابقہ حکومت کا موازنہ حقیقت سے بعید تھا۔اس میں رسائد سے تجاوز کیا گیا اور ایسا تصور پیدا کیا گیا کہ وہ مختلف اسکیمات کے لئے بھاری فنڈس فراہم کررہے ہیں۔مثال کے طور پر موازنہ برائے ۲۲۔۲۰۲۱ میں دلت بندھو کے لئے ۱۷۷۰۰ کروڑ روپئے مختص کئے گئے تھے لیکن ایک بھی روپیہ جاری نہیں کیا گیا۔مزید یہ کہ سی اے جی کھاتے برائے ۲۲۔۲۰۲۱ کے مطابق ایس سی بہبود کے لئے مختص کردہ ۴۸۷۵ کروڑ روپئے خرچ نہیں کئے گئے' ایس ٹی ترقی کے لئے مختص کردہ ۲۹۱۸ کروڑ روپئے خرچ نہیں کئے گئے۔ پسماندہ طبقات کے لئے مختص کردہ ۱۴۳۷ کروڑ روپئے خرچ نہیں کئے گئے۔اسی طرح سال ۱۵۔۲۰۱۴ سے ۲۴۔۲۰۲۳ تک بلاسودی قرضوں کی بابت جملہ اختصاص ۱۰۶۷ کروڑ روپئے کے منجملہ ۲۹۷ کروڑ روپئے ہی خرچ کئے گئے' موازنہ اختصاص ۸۴۸۷ کروڑ روپئے کے بالمقابل ۲۶۸۵ کروڑ روپئے ہی خرچ کئے گئے۔اس سے صاف ظاہر ہوتا ہے کہ محض نام کی خاطر اختصاص میں رقومات کو ظاہر کیا گیا لیکن حقیقی طور پر خرچ نہیں کیا گیا۔ ہم اس پریشان کن حالت سے دوچار ہیں اور ہمیں اندازہ ہے کہ ہمارے رسائد حقیقت پر مبنی ہوں گے اور اسی کے مطابق اختصاص ہوں گے۔ اس سے ہمارے عہد کا اظہار ہوتا کہ ہمارے قول وفعل میں مماثلت ہے۔

۱۱۔ مناسب منصوبہ بندی اور ایک ذمہ دارانہ حکمرانی کے ساتھ' ہم تلنگانہ کے عوام سے اپنی جانب سے کئے گئے وعدوں کی تکمیل کرنے کی کوشش کریں گے۔ سابقہ حکومت کی غلط حرکتیں اور غلطیاں ہمارے جذبہ کو سرد نہیں کرسکتیں اور ہمارے مقاصد سے ہمیں ہٹا نہیں سکتیں۔

۱۲۔ اسی جذبہ اور اعتماد کے ساتھ' اور عوام کے بے انتہا آشیرواد کے ساتھ میں یہ موازنہ پیش کرتا ہوں۔

4

تلنگانہ کی ریاستی معیشت

۱۳۔ مالیاتی سال ۲۰۲۳-۲۴ میں، ریاست تلنگانہ کی مجموعی ریاستی گھریلو پیداوار (جی ایس ڈی پی) نے یومیہ شرحوں کے مطابق، ۲۰۲۲-۲۳ میں ۱۳،۰۲،۳۷۱ کروڑ روپئے سے ۱۴،۴۹،۷۰۸ کروڑ روپئے تک کا اضافہ بتایا۔ لیکن اسی مدت میں معاشی ترقی کی شرح ۱۴ء۷ فیصد سے ۱۱ء۳ فیصد تک گراوٹ کو بتا رہی تھی۔ تاہم قومی سطح پر شرح ترقی نے ۱۶ء۱ فیصد سے ۸ء۹ فیصد تک تیز رفتار انحطاط کا اظہار کیا۔ نتیجے میں ریاست تلنگانہ کی شرح ترقی ہندوستان کے جی ڈی پی شرح ترقی کے مقابل ۲ء۴ فیصد پوائنٹس زیادہ تھی۔

۱۴۔ مستقل شرحوں پر تلنگانہ کی معاشی شرح ترقی سابقہ سال میں ۷ء۵ فیصد سے ۲۰۲۳-۲۴ میں ۶ء۵ فیصد تک ۱ء۰ فیصد پوائنٹ کم ہوئی۔ جب کہ ملکی سطح پر ترقی میں ۰ء۱ فیصد کا معمولی اضافہ ہوا۔ اس سے ظاہر ہوتا ہے کہ ترقی میں تلنگانہ کی معیشت میں شدید انحطاط آیا۔

۱۵۔ تلنگانہ اور ہندوستان کے درمیان موجودہ اور مستقل قیمتوں پر متنوع ترقی شرحیں تلنگانہ میں قومی اوسط کے بالمقابل زیادہ شرح افراط زر کو ظاہر کرتی ہیں۔ اس کا مزید ثبوت تلنگانہ میں اعلیٰ صارف قیمت اشاریہ کے ذریعہ ہوتا ہے، جو کہ دسمبر ۲۰۲۳ میں ۶ء۶۵ فیصد پر تھی جس نے ریاست کو ہندوستان کے ۵ء۶۹ فیصد کے بالمقابل افراط زر کے لحاظ سے ملک میں پانچویں مقام پر پہنچا دیا۔

شعبہ جاتی ترقی شرحیں

۱۶۔ مالیاتی سال ۲۰۲۳-۲۴ میں تلنگانہ کی معیشت نے اس کے ذیلی شعبوں میں متعدد وجوہات کی بناء، مختلف مظاہروں کا اظہار کیا ہے۔ بنیادی شعبہ، بالخصوص زراعت قابل لحاظ انحطاط سے دوچار رہا۔ فصلوں کے ذیلی شعبہ میں مجموعی اضافی قدر ۲۰۲۲-۲۳ میں ۴۹,۰۵۹ کروڑ روپئے سے گھٹ کر ۲۰۲۳-۲۴ میں ۴۵,۷۲۳ کروڑ روپئے تک ہوگئی۔ یہ نمایاں گراوٹ، جو منفی ۶ء۸ فیصد کی شرح ترقی میں تبدیل ہوئی، بنیادی طور پر معکوس موسمی حالات کا نتیجہ تھی۔ جنوب مغربی مانسون ۱۷ ایام کی تاخیر سے آیا اور موسم کے دوران بارش میں بہت زیادہ تغیرات تھے۔ یاد رہے کہ اگست اور اکتوبر میں فصلی فروغ کے اہم مرحلوں کے دوران، بارش بہت زیادہ کم ہوئی۔ یہ حالات، طویل خشک ہواؤں، زیر زمین پانی میں کمی اور کرشنا طاس میں ناکافی آبی سطح سے دوچار ہوئے جس کے نتیجے میں دھان، کپاس، مکئ، ارہر کی دال اور دال چنا جیسی اہم فصلوں کے کاشت کے رقبہ میں ڈرامائی کمی واقع ہوگئی۔

۱۷۔ ساتھ ہی ساتھ، تلنگانہ کی معیشت کے ثانوی اور ثالثی شعبوں نے بھی ترقی کی شرحوں میں انحطاط کا مشاہدہ کیا۔ برقی، گیاس، سربراہی آب، تجارت اور مرمتی خدمات، ہوٹلوں اور ریستورانوں، ریلویز اور فضائی حمل و نقل جیسے شعبوں میں قابل لحاظ کمی دیکھی گئی۔ تاہم،

پیداواری شعبہ میں برعکس رجحان دیکھا گیا' جس میں سابقہ سال میں ۳ء۱ فیصد کے بالمقابل ۹ء۵ فیصد سے فروغ ہوا۔ دیگر شعبہ جات جیسے رئیل اسٹیٹ' تعمیرات اور معدن وکانکنی نے بھی گزشتہ سال کے مقابل ۲۴-۲۰۲۳ میں اعلیٰ ترقی شرحوں کا مشاہدہ کیا ہے۔

فی کس آمدنی

۱۸۔　موجودہ دن کی قیمتوں کی اساس پر فی کس آمدنی ۲۴-۲۰۲۳ میں ۳,۴۳,۹۱۲ روپئے ہونے کی توقع ہے جو گزشتہ سال ۳,۰۹,۹۱۲ روپئے تھی لیکن شرح ترقی میں کمی آئی۔

بہتر حکمرانی

۱۹۔　جیسا کہ انتخابی منشور میں اعلان کیا گیا تھا' کانگریس حکومت نے پرگتی بھون کو مہاتما جیوتی با پھولے بھون میں تبدیل کرتے ہوئے بہتر حکمرانی کے اپنے عزم کا مظاہرہ کیا اور اس کے دروازے عوام الناس کے لئے کھول دیئے گئے۔ ہم نے ''پرجا پالنا'' کو متعارف کیا' جہاں وہ ہر کسی کے لئے کسی بھی مسئلہ پر نمائندگی پیش کرنے کے لئے کھلا ہوا ہے۔ یہ پروگرام ہفتہ میں دو دن منعقد کیا جاتا ہے اور عوام کو درپیش مسائل سے راست طور پر واقفیت دیتا ہے۔ ان دو مہینوں میں ۴۳,۰۵۴ نمائندگیاں موصول ہوئیں' جن میں سے ۱۴,۹۵۱ مکانات سے متعلق' ۸,۹۲۷ اراضی مسائل سے متعلق' ۳,۲۶۷ وظائف سے متعلق اور ۳,۱۳۴ نمائندگیاں روزگار سے متعلق ہیں۔ معذورین' معمرین خواتین اور بچوں کے لئے خصوصی کاؤنٹرس قائم کئے گئے ہیں تا کہ انہیں پرجا پالنا میں کوئی تکلیف نہ ہونے پائے۔ طبی امداد کے خواہاں مریضوں کے لئے آروگیہ شری کاؤنٹرس قائم کئے گئے۔ ایک پورٹل پر درخواستیں درج کی جارہی ہیں' جہاں ان کے حل اور یکسوئی تک ان پر نظر رکھی جاتی اور نشاندہی کی جاتی ہے۔ ضلع کلکٹرس اور صدور شعبہ جات کو اس عمل کے دوران کسی مسائل کی نگرانی اور حل کی بابت معلومات تک رسائی دی گئی ہے۔ پرجا پالنا کی نگرانی اور اس کے سہولت بخش انعقاد کے لئے ایک سینئر آئی اے ایس عہدیدار کا تقرر کیا گیا ہے۔

ابھئے ہستم (چھ ضمانتیں)

۲۰۔　موجودہ حکومت عوامی بہبود کے لئے مکمل طور سے پابند عہد ہے۔ ہماری جانب سے وعدہ کردہ چھ ضمانتوں کے منجملہ ہم نے ان میں سے دو کا اقتدار سنبھالنے کے اندرون ۴۸ گھنٹے افتتاح کردیا ہے۔ ہم نے چھ ضمانتوں کی عمل آوری کے لئے مستحق استفادہ کنندگان سے ۲۸ر دسمبر سے ۶ر جنوری تک درخواستوں کی وصولی کا خصوصی اہتمام کیا۔ ہمیں ۲۹ء۱ کروڑ کی بھاری تعداد میں درخواستیں موصول ہوئیں۔ ان درخواستوں کو ڈیجیٹلائز کیا گیا تا کہ مستحق استفادہ کنندگان کی نشاندہی اور وسائل کو متحرک کیا جائے۔

6

۲۱۔ ہم نے مستحق استفادہ کنندگان سے درخواستیں وصول کرنے کے لئے ۲۸ ردسمبر سے ۶ رجنوری تک خصوصی مہم کا اہتمام کیا اور ہمیں اس بابت ۱.۰۹ کروڑ درخواستیں موصول ہوئیں۔ یہ تعداد ان وعدوں پر عوام کے ایقان کو ظاہر کرتی ہے جو ہم نے ان سے کئے ہیں۔ اہل استفادہ کنندگان کا ڈیٹا خصوصی سافٹ ویئر کے ذریعہ مرتب کیا گیا اور اسے تیز رفتاری سے مرتب کیا گیا۔ اس سے حقیقی استفادہ کنندگان کی شناخت کرنے اور اس مقصد کے لئے مناسب فنڈس مختص کرنے میں کافی مدد ملے گی۔

۲۲۔ ہماری حکومت کی جانب سے مہالکشمی اسکیم کے حصہ کے بطور ۹ ردسمبر ۲۰۲۳ کو خواتین کے لئے مفت آر ٹی سی بس سہولت کا آغاز کیا گیا۔ ریاست کی خواتین اس اسکیم سے بہت زیادہ خوش اور مطمئن ہیں۔ اسکیم کی اطمینان بخش انداز میں عمل آوری کو یقینی بنائے رکھنے کے لئے ہم نے آر ٹی سی کو ماہانہ ۳۰۰ کروڑ روپئے کے فنڈس فراہم کئے ہیں اور اسکیم کے لئے مدد جاری رہے گی۔

۲۳۔ ایک اور عوامی بہبودی اسکیم - راجیو آروگیہ شری کی تجدید کی گئی اور ہم نے علاج معالجہ کی حد کو ۵ لاکھ روپئے سے ۱۰ لاکھ روپئے تک دوگنا کر دیا ہے۔ علاوہ ازیں، ضرورت مند کے بلا خلل طبی علاج کو یقینی بنانے کے لئے ہم نے آروگیہ شری کے تحت زیر التوا بقایا جات جاری کر دیئے ہیں۔ یہ قدم ان مریضوں کے لئے بہت زیادہ مطلوب راحت فراہم کرے گا جو دواخانوں میں ملتویہ بقایا جات کے سبب علاج رک جانے سے بری طرح متاثر تھے۔

۲۴۔ ہماری حکومت کی جانب سے کئے گئے دیگر دو وعدے گرو ہا جیوتی اسکیم کے تحت ۵۰۰ روپئے میں ایل پی جی سلنڈر کی سربراہی اور تمام مستحق صارفین کو ماہانہ ۲۰۰ یونٹس تک مفت برقی سربراہی ہے۔ کابینی اجلاس نے ان اسکیمات کو ۴ رفروری ۲۰۲۴ کو منعقدہ اس کے اجلاس میں مذکورہ بالا دونوں اسکیمات کی عمل آوری کو منظوری دی ہے۔ بہت جلد عمل آوری کی بابت طریقہ کار کو قطعیت دی جائے گی اور اسکیمات کا آغاز کر دیا جائے گا۔ مزید یہ کہ، ہماری حکومت رعیتو بھروسہ، اندرماں امکنہ، چے یوتا اور یوواو کاسم پروگرامس کی عمل آوری کی پابند عہد ہے۔ ہم جلد از جلد ان اسکیمات کو روبہ عمل لانے کے پابند عہد ہیں۔

۲۵۔ اس موازنہ میں ہم نے ان اسکیمات کی عمل آوری کے لئے ۵۳,۱۹۶ کروڑ روپئے تجویز کئے ہیں۔ اسکیمات کے تعلق سے ایک مرتبہ مکمل تجزیہ کر لئے جانے کے بعد جو بھی درکار ہو اضافی فنڈس کی گنجائش رکھی جائے گی۔

۲۶۔ ہم انتخابی مہم کے دوران کئے گئے تمام وعدوں کی تکمیل کا عہد رکھتے ہیں۔ کسانوں کے لئے ورنگل اعلان، چیوڑلہ میں نوجوانوں کے لئے اعلان، ایس سی۔ ایس ٹی اعلان اور کاماریڈی میں اعلان کردہ بی سی اعلان کو روبہ عمل لایا جائے گا۔

صنعتیں اور انفارمیشن ٹکنالوجی:

۲۷۔ کسی ریاست کی صنعتی ترقی اس کے عوام کے لئے روزگار کی فراہمی اور خوشحالی کا باعث ہوگی۔ چنانچہ ہم نے ریاست میں صنعتی پالیسی کو مستحکم کرنے کے تمام اقدامات شروع کردیئے ہیں۔ اس سمت میں' عزت مآب وزیر اعلیٰ شری ریونت ریڈی گارو نے شری ڈی سریدھر بابو عزت مآب وزیر برائے صنعتیں و آئی ٹی کے ساتھ سوئزرلینڈ میں داؤس کے عالمی معاشی فورم اجلاس میں شرکت کی۔ انھوں نے ہمہ قومی کمپنیوں کے تقریباً ۲۰۰ نمائندوں سے ملاقات کی اور تلنگانہ حکومت کی زرعی و صنعتی پالیسیوں سے انہیں واقف کروایا۔ حکومت کی دور اندیشی سے متاثر ہوکر دنیا کے مشہور انفارمیشن ٹکنالوجی اور دیگر صنعتی سورما ریاست تلنگانہ میں سرمایہ کاری کے لئے آگے آئے۔ مجھے یہ بتاتے ہوئے فخر ہے کہ ریاست تلنگانہ میں ۴۰,۰۰۰ کروڑ سے زائد مالیت کی سرمایہ کاری متوقع ہے۔ ان سرمایہ کاریوں سے ریاست کی جی ڈی پی پر زبردست مثبت اثر پڑے گا۔

۲۸۔ عوام کو روزگار کے مواقع فراہم کرنے میں بہت چھوٹی اور چھوٹی صنعتیں اہم کردار ادا کرتی ہیں۔ اس کو مدنظر رکھتے ہوئے' ہم بہت چھوٹی اور چھوٹی صنعتوں کے قیام کے لئے کلسٹرس قائم کرنے کی تجویز رکھتے ہیں۔ ہم مرکز کے مائیکرو اسمال انٹر پرائزس کلسٹر ڈیولپمنٹ پروگرام (ایم ایس ای سی ڈی پی) کے تحت فنڈس کا موثر طور پر استعمال کریں گے۔ پی ایم مترا فنڈس کا استعمال کرتے ہوئے ہم کاکتیہ میگا پارچہ پارک فروغ دیں گے۔ ہم مرکز کی اعانت سے دولیدر پارکس بھی قائم کریں گے۔

